

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com
అక్షర
# రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684



## విలేకరులు కావలెను


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575



| మేడ్చల్-మల్కాజ్‌గిరి | శుక్రవారం | 12.09.2025 | సంపుటి : 2 | సంచిక :220 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Friday | 12.09.2025 | volume : 2 | Issue : 220 | Pages : 8 | Cost : 2/- |



03

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

10 మంది మావోయిస్టులు మృతి

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

అధికారులను అప్రమత్తం చేసిన సిఎం

సమన్వయంతో ముందుకు వెళ్లాలని రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు.. చర్యల్లో భాగంగా.. పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు.


02

## అటవీ అధికారుల త్యాగం
# చిరస్మరణీయం

- విధి నిర్వహణలో వారి సేవలు అమోఘం
- అడవుల రక్షణ కోసం ఎంతో మంది ప్రాణత్యాగం
- అటవీ అమరుల దినోత్సవంలో మంత్రి సురేఖ


02

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ శాఖ అధికారుల త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం నెహ్రూ జులాజికల్ పార్కులో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## గొర్రెల స్కామ్ కేసులో
# ఈడి దూకుడు

## విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు

### కోట్లు గోల్‌మాల్ జరిగినట్లు గుర్తించిన ఈడీ

గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది.



**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు మేర మో సం చేసినట్టు ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది.

- మిగతా 3వ పేజీలో



## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు
# పూర్తి చేయండి

- కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
- పర్యాక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
- శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్
- రైల్వే అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

02

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :**
పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అవసరమైన నిధులను సమకూర్చడంతో పాటు భూసేకరణకు కూడా రాష్ట్ర ప్రభు త్వం సిద్ధంగా ఉందన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టుల అలైన్మెంట్లు ఉండాలని, దూరాభారం తగ్గించి అంచనా ఖర్చును తగ్గించుకోవాలని సూచించారు. ప్రయాణికులకు వేగవంతమై న రవాణా సదుపాయాలు అందించడంతో పాటు, కొత్తగా వేసే రైలు మార్గాలు ఆయా ప్రాంతాల సర్వతోముఖ అభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు.



## మహిళలకు ప్రభుత్వం
# దసరా కానుక

### ఒక్కో మహిళకు రెండు బతుకమ్మ చీరలు

మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ, దసరా కానుక ఇవ్వనుంది. ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున ఇవ్వనున్నారు. ఈ కానుకకు సంబంధించి సమాఖ్య సంఘాల మహిళల జాబితాను సెర్ఫ్, మెప్మా రూపొందించాయి. ముందుగా తొలి విడతకు సంబంధించిన చీరలు ఒకటి రెండ్రోజుల్లో రానున్నాయి.

03

## యూరియా కృత్రిమ కొరతకు
# కాంగ్రెస్ కారణం

జాబ్ క్యాలెండర్ ప్రకటించినా నియామకాలు నిల్

మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్-1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు.

మిగతా 2 లో


03

## బిల్లుల ఆమోదంలో
# గవర్నర్, రాష్ట్రపతికి నిర్దిష్ట గడువు

### కేసులో ముగిసిన విచారణ.. తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం

పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది.



### ఆదిలాబాద్‌లో కుప్పకూలిన

## కలెక్టరేట్ భవనం పైఅంతస్తు

**ఆదిలాబాద్ కలెక్టరేట్:** ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ భవనం పైఅంతస్తు గురువారం రాత్రి కుప్పకూలింది. స్లాబ్ నెమ్మదిగా కూలడంతో ఉద్యోగులు ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. స్లాబ్ కూలడం గమనించి బయటకు పరుగులు తీశారు. కలెక్టరేట్ సిబ్బంది అందరూ సురక్షితంగా బయటపడటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష ఉండటంతో అందరు ఉద్యోగులు అందుబాటులో ఉన్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.



## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు అరుదైన ఘనత

**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు అరుదైన ఘనత సాధించింది. ఎయిర్‌పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఏసీఐ) వరల్డ్ ఎయిర్‌పోర్ట్ కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ అక్రిడిటేషన్ ప్రోగ్రామ్‌లో జీఎంఆర్ ఏరో ఆధ్వర్యంలోని కన్సార్టియం జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (జీహెచ్‌ఐఎల్).. లెవెల్ 4 అక్రిడిటేషన్ పొందింది. ప్రయాణికులు సేవల కోసం గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన ఎయిర్‌పోర్టుల జాబితాలో చేరింది. లెవెల్ 4 అక్రిడిటేషన్ సాధించడం తమ నిబద్ధతకు నిదర్శనమని జీహెచ్‌ఐఎల్ సీఈవో ప్రదీప్ పాణికర్ పేర్కొన్నారు.

## విద్యార్థుల ఆరోపణలపై ప్రభుత్వం స్పందించాలి : కేటీఆర్



**హైదరాబాద్:** గ్రూప్-1 పోస్టుల కోసం భారీగా డబ్బులు చేతులు మారాయని పలువురు విద్యార్థులు చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, దీనిపై తగిన విచారణ జరగాల్సిన అవసరం ఉందని భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. గ్రూప్-1 పోస్టులను కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయం అమ్ముకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, ఈ మేరకు పలువురు విద్యార్థులు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి కష్టపడి, తమ విలువైన సమయాన్ని వెచ్చించి పోటీ పరీక్షలు రాసిన తెలంగాణ యువత నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్షను మళ్లీ తాజాగా, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఓ న్యాయ కమిటీని వేసి, ఉద్యోగాలు అమ్ముకున్న దొంగలెవరో తేల్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## గ్రూప్-1పై అప్పీల్ చేయనున్న టిజి పిఎస్‌సి

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** గ్రూప్-1 పరీక్షపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు తీర్పుపై అప్పీల్‌కు వెళ్లేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయనున్నట్లు- తెలుస్తోంది. వారం రోజుల్లో పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు- సమాచారం. రీవాల్యుయేషన్ చేస్తే టెక్నికల్ సమస్యలు వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో సింగిల్ బెంచ్ తీర్పు కాపీపై లీగల్ టీ-మ్ గ్రౌండ్స్ ప్రిపేర్ చేస్తోంది. గ్రూప్-1 నియామకాల్లో లోపాలు లేవని ఃుఏఃూఈ వాదించడానికి సిద్ధం అయ్యింది.

## రజాకర్ సినిమాలో ఉన్నది ఉన్నట్లు చూపారు

### సినిమాను వీక్షించిన బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** హైదరాబాద్ సంస్థానానికి స్వాతంత్ర్యం ఎలా లభించిందో, గ్రామీణ ప్రాంతాల్లో నిజాం పాలనలో జరిగిన అత్యాచారాలు, అరాచకాలను తెలియ జేసేలా, ఆర్యసమాజ్ వంటి సంస్థలు రజాకర్లకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటాన్ని రజాకర్ సినిమాలో స్పష్టంగా చూపించారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. రజాకర్ చిత్ర నిర్మాత గూడూరు నారాయణ రెడ్డికి ప్రత్యేక అభినంద నలు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ లాబ్స్‌లో 'రజాకర్' సినిమా వీక్షించిన అనంతరం బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. ఈ చిత్రాన్ని కమర్షియల్ ఎలమెంట్స్ లేకుండా, నిజాం పాలనలో రజాకార్లు ప్రజలపై చేసిన దాడులు, అరాచకాల గురించి వాస్తవంగా చూపిస్తూ చరిత్రను కళ్ల ముందు ఉంచారని అభినందించారు. బైరాన్ పల్లి, గుండ్రాంపల్లి, పరకాల, నిర్మల్ వెయ్యి ఉరుల చెట్టు-, జోడేఘాట్ వంటి చారిత్రక ప్రదేశాలు, ఆ ప్రాంతాల్లో జరిగిన పోరాటాలను వివరంగా చూపించారు. భావితరాలకు చరిత్రను తెలియజేయడం ముఖ్య లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం 'రజాకర్' సినిమాకు అవార్డు ప్రకటించిందని గుర్తు చేశారు. గూడూరు నారాయణరెడ్డి చారిత్రాత్మకంగా మంచి సినిమా తీశారని, అన్ని జిల్లాల్లో బీజేపీ కార్యకర్తల ద్వారా ప్రజలకు ఈ సినిమా చూపించే ప్రయత్నం చేస్తామని తెలిపారు.

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

- కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
- పర్యాటక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
- శంషాబాద్-అమరావతి మధ్య గ్రీన్ కారిడార్
- రైల్వే అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అవసరమైన నిధులను సమకూర్చడంతో పాటు భూసేకరణకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టుల అలైన్మెంట్లు ఉండాలని, దూరాభారం తగ్గించి అంచనా ఖర్చును తగ్గించుకోవాలని సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించడంతో పాటు, కొత్తగా వేసే రైలు మార్గాలు ఆయా ప్రాంతాల సర్వతోముఖ అభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీని అధునాతనంగా అభివృద్ధి చేయాలని తెలిపారు.

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేణు నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్‌అండ్‌బీ స్పెషల్ సెక్రటరీ వికాస్‌రాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి ద్వారా బందరు పోర్ట్ వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవేతో పాటు అనుసంధానంగా రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీల ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ – రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి-బందరు వరకు 12 లేన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసిందన్నారు. అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్‌మెంట్ ప్రతిపాదనలు సిద్ధం చేశామని, రైల్వే లైన్ కూడా అదే దారిలో రూపొందించాలన్నారు. ఇప్పటికే రైల్వే శాఖ పరిశీలనలో ఉన్న అలైన్‌మెంట్‌తో పాటు రాష్ట్రం ప్రతిపాదించిన మార్గాలను పరిశీలించి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు. హైవే వెంట రైలు మార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటరన్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌ను విస్తరించాలని తెలిపారు. హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్‌మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రైల్ అవసరం ఉన్నదని వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేర రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా రింగ్ రైలు ఏర్పాటుతో హైదరాబాద్ మహానగరం భవిష్యత్ స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత త్వరగా ఈ ప్రాజెక్టును ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని అభిప్రాయపడ్డారు. వికారాబాద్-కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను త్వరగా ప్రారంభించాలని, గద్వాల-డోర్నకల్ రైల్వే లైన్ డీపీఆర్‌ను పూర్తిచేసి వేగంగా పనులు ప్రారంభించాలన్నారు.

భూపాలపల్లి-వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలి, కాజీపేట జంక్షన్ వద్ద ప్రయాణికుల అవస రాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలి, వరంగల్‌తో పాటు హైదరా బాద్‌ను భవిష్యత్ అవసరాల మేరకు అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. శంషాబాద్ నుంచి చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం

- విధి నిర్వహణలో వారి సేవలు అమోఘం
- అడవుల రక్షణ కోసం ఎంతో మంది ప్రాణత్యాగం
- అటవీ అమరుల దినోత్సవంలో మంత్రి సురేఖ



**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ శాఖ అధికారుల త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం నెహ్రూ జులాజికల్ పార్కులో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ డాక్టర్ జితేందర్, పీసీసీఎఫ్ సువర్ణ, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11వ తేదీన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఇదే రోజు 1730 సంవత్సరంలో రాజస్థాన్ రాష్ట్రంలో బిష్ణోయ్ తెగకు చెందిన 360 మంది కేజ్రి చెట్లు రక్షించేందుకు తమ ప్రాణాలు అర్పించారని చెప్పారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విధినిర్వహణలో వనసంపద సంరక్షణ కోసం జీవితాలు త్యాగం చేసిన అటవీ సిబ్బంది సేవలను స్మరించుకుంటున్నామని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 1984వ సంవత్సరంనుంచి ఇప్పటివరకు 22 మంది అటవీ సిబ్బంది ధైర్య సాహసాలతో, అంకిత భావంతో పనిచేసి అటవీ నేరాలకు పాల్పడిన నేరస్తులను పట్టుకోవడంలో, అటవీ సంపద పరిరక్షణలో తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. అదేవిధంగా అడవులు మరియు వన్యప్రాణులను రక్షించడంలో నిబద్ధతతో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అధికారులు తమ శాయశక్తుల కృషితో 2014 నుండి 2025 జూలై మాసం వరకు టేకు, మారు జాతి కలపకు సంబంధించిన నేరాలను అలాగే 10,375 అటవీ భూ ఆక్రమణ కేసులను పెద్ద సంఖ్యలో నమోదు చేసినట్లు తెలిపారు. 2025 సంవత్సరంలో రూ.149.66 కోట్ల విలువైన కలపకు సంబంధించి 96,813 కేసులు నమోదు చేసి రూ.51.50 కోట్ల జరిమానా వసూలు చేసినట్టు తెలిపారు. అలాగే 18,002 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. నేరస్తులు తెలియని కేసులలో 29,858 కేసులు నమోదు చేసి రూ.67.13 కోట్ల విలువైన టేకు మరియు మారు జాతి కలపను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అదేవిధంగా అమూల్యమైన అటవీ సంపదను పరిరక్షించేందుకు ప్రజల భాగస్వామ్యంతో అనేక పథకాలు, చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. 174 బేస్ క్యాంపులు, 62 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. అడవి సరిహద్దుల నిర్వహణకు, పశువులు అడవిలో చొరబడకుండా నియంత్రించే కాలువలు నిర్మిస్తున్నామని చెప్పారు. అటవీ సంరక్షణ బలోపేతానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా 2,118 వాహనాలు (2,008 మోటార్ సైకిళ్లు, ఎఫ్.బి.ఓ. నుండి డి.ఆర్.ఓ. వరకు 110 మహీంద్రా తార్ జీపులు) అటవీ క్షేత్రాధికారులకు అందించామని చెప్పారు. ప్రభుత్వం 2022 సంవత్సరంలో 1,516 పోస్టుల రిక్రూట్‌మెంట్‌కు అనుమతి ఇచ్చిందని, అందులో భాగంగా 1,393 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, 15 ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, 18 ఏసీఎఫ్‌లు తదితర పోస్టులు రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ఉన్నాయని తెలిపారు. అడవుల రక్షణ మరియు స్మగ్లింగ్ కార్యకలాపాలను అరికట్టేందుకు అనేక సమగ్ర చర్యలు ప్రారంభించామని, వన్యప్రాణుల ఆవాసాలను మెరుగుపరచడానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. 'అటవీ అమరవీరుల దినోత్సవం' సందర్భంగా అటవీ సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, అమరుల స్తూపం వద్ద ఈ సందర్భంగా అమూల్యమైన నివాళులు అర్పించారు. అంతకుముందు అమరుల స్తూపం వద్ద పోలీసుల గౌరవ వందనాన్ని ఉన్నతాధికారులతో కలిసి మంత్రి స్వీకరించారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ డాక్టర్ జితేందర్, ప్రిన్సిపల్ సెక్రటరీ నదీమ్ అహ్మద్, పీసీసీఎఫ్ హెడ్ సువర్ణ, పీసీసీఎఫ్ వైల్డ్‌లైఫ్ ఏలు సింగ్ మేరు, సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, వివిధ విభాగాల అధికారులు అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఫారెస్ట్ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగులు, అమరుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర వ్యాప్తంగా

# భారీ వర్షాలు

- అధికారులను అప్రమత్తం చేసిన సిఎం రేవంత్
- సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు- రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్ల లో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలిం చాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజల ను ముందస్తూ.. చర్యల్లో భాగంగా.. పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికా రులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు-కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా వదర నీరు చేరడంతో చెరువులను తలిపిస్తున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. హయత్‌నగర్‌లో అత్యధికంగా 9 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

# హైదరాబాద్‌లో కుంభవృష్టి

### పలు ప్రాంతాలు జలమయం



**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** హైదరాబాద్ నగరంలో మరోసారి వర్షం దంచికొట్టింది. గురువారం నగరంలోని పలు చోట్ల కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్ పల్లి, సికింద్రాబాద్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్ ప్యాట్నీ , తార్నాక, ఎల్బీనగర్, పాతబస్తీ ప్రాంతాల్లో వర్షం పడింది. ఉదయం నుంచీ ఉక్కపోత వాతావరణంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నగరవాసులకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించింది. నగరంలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో.. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. హయత్‌నగర్ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో భారీగా వరద నీరు చేరడంతో.. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై వరద నీరు నిలవడంతో.. ఆటోనగర్, పెద్ద అంబర్ పేట్ వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.వనస్థలిపురంలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో.. ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎల్బీనగర్, నాగోల్, బీఎన్ రెడ్డి నగర్, కొత్తపేట, చైతన్యపురి, పంజాగుట్ట, అమీర్‌పేట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్‌లో కూడా కుండపోత వర్షం కురుస్తోంది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ వర్షం కురిసింది. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్ నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్ కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం వెల్లడించింది.





# నేడు ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం!

- రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు
- హాజరుకానున్న మోదీ తదితరులు
- మహా గవర్నర్‌గా రాజీనామా
- గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 :** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేయనున్నారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారైందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతిగా ఆయనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఇందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుకుగా పూర్తయ్యాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేసిన అనంతరం జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు, జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీ వంటి పార్టీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి ఆయన వైదొలిగారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే, "తాను రాజీపడని జాతీయవాది" అని నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. బుధవారం ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఆయనకు సత్కారం జరిగింది. గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు తన ప్రజాజీవితంలో ఎంతో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను ఢిల్లీకి తీసుకెళ్తున్నానని అన్నారు. "ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథలను మా తల్లి చిన్నప్పటి నుంచి చెబుతుండేది. విదేశీ దురాక్రమణదారులపై శివాజీ పోరాడినట్లే, దేశంలో అణచివేతపై అంబేద్కర్ పోరాడారు. అలాంటి దార్శనికుల వల్లనే ప్రజాస్వామ్య దేశంగా భారత్ మనుగడ సాగిస్తోంది" అని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే, ఇండియా కూటమి తరఫున పోటీ చేసి ఓడిపోయిన జస్టిస్ బీ. సుదర్శన్ రెడ్డి, రాధాకృష్ణన్‌ను కలిసి అభినందించారు.

## మేనత్తను గొడ్డలితో నరికి చంపిన దుండగుడు

**ములుగు, సెప్టెంబర్ 11 :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఇప్పలగూడెంలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. మేనత్త కొండగొర్ల ఎల్ల(50)ను అదే గ్రామానికి చెందిన మేనల్లుడు కొండగొర్ల విజయ్ కుమార్ చంపేశాడు. మద్యం మత్తులో గొడ్డలితో దారుణంగా హత్య చేశాడు. జల్సాలు, మద్యానికి బానిసైన విజయ్ కుమార్ డబ్బులు ఇవ్వాలని మేనత్తను డిమాండ్ చేశాడు. నిరాకరించిన ఆమె ఆరుబయటకు వెళ్లగా రోడ్డుపై అతి కిరాతకంగా గొడ్డలితో హతమార్చాడు. రక్తపు మడుగులో పడి ఉన్న ఎల్లమ్మ మృతదేహాన్ని చూసి స్థానికులు నిర్ఘాంతపోయారు. నిందితుడు నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. సీఐ ముత్యం రమేశ్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు సంఘటనా స్థలిని పరిశీలించారు. బంధువులు, కుటుంబ సభ్యుల నుంచి వివరాలను సేకరించారు.

## ఉగ్రలింక్ ఉన్న వ్యక్తిపై దర్యాప్తు

**నిజామాబాద్, సెప్టెంబర్ 11 :** నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ఉగ్రలింకుల ఘటనలో దర్యాప్తు కొనసాగుతోంది. బుధవారం బోధన్‌లో ఓ యువకుడిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ కోసం ఢిల్లీకి తీసుకెళ్లారు. మరోవైపు ఉగ్రవాదులతో యువకుడికి సంబంధం లేదని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. ఝార్ఖండ్‌లోని రాంచీలో బాంబు దాడులకు కుట్ర పన్నుతున్న డానిష్ అనే ఉగ్రవాదిని ఢిల్లీ పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. అతన్ని విచారిస్తున్న క్రమంలో బోధన్ యువకుడి పేరు బహిర్గత మైంది. ఈక్రమంలో ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రత్యేక వీడియోకాల్ యాప్ ద్వారా నిందితులు తరచూ మాట్లాడుకుంటున్నట్లు గుర్తించారు. మరింత లోతైన విచారణకు అతడిని ఢిల్లీ తరలించారు.

## జూబ్లీహిల్స్ పోటీలో లేను

### దానం నాగేందర్ స్పష్టీకరణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అధిష్ఠానం సరైన అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తాను పోటీలో ఉన్నట్లుగా వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. ఆదర్శనగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చాలా ముఖ్యమని దానం నాగేందర్ అన్నారు. అక్కడి నుంచి పోటీ- చేయనున్నట్లు- వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. అవన్నీ ఊహాగానాలేనని స్పష్టం చేశారు. టికెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

### 10 మంది మావోయిస్టులు మృతి



**చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, వరంగల్ జిల్లా ఘన్‌పూర్‌కు చెందిన మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు సమాచారం. మనోజ్‌పై గతంలో రూ.2 కోట్ల రివార్డు ఉంది. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా ఉన్నారు. మరికొందరు కీలకనేతలు చనిపోయినట్టు భావిస్తున్నారు. ఎదురు కాల్పులు ముగిసిన తర్వాతే మృతులపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశముందని తెలుస్తోంది. గరియాబంద్ ఈ30, ఎస్‌టీఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్‌ని పర్యవేక్షిస్తున్నారు.

## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు

### కేసులో ముగిసిన విచారణ.. తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 :** పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చఎంది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి -టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

## యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

- జాబ్ క్యాలెంటర్ ప్రకటించినా నియామకాలు నిల్
- మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్-1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్-1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు- బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీ-లను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు- ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు- లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్‌రావు కోరారు.

## ప్రైవేట్ స్కూల్‌లో విద్యార్థి మృతి

### యాజమాన్యమే కారణమంటూ తల్లిదండ్రుల ఆందోళన

**హనుమకొండ, సెప్టెంబర్ 11 :** హనుమకొండ నయీమ్ నగర్‌లోని తేజస్వి హైస్కూల్‌లో పదోతరగతి చదువుతున్న పోలేపల్లి జయంతి వర్ధన్ (15) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అకస్మాత్తుగా విద్యార్థి ముక్కు, చెవి నుంచి రక్తం రావడంతో గుర్తించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే, విద్యార్థి మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయినట్లు- వైద్యులు తెలిపారు. తమ కుమారుడి మృతికి పాఠశాల యాజమాన్యమే కారణమని కుటుంబ సభ్యులు, బంధువు లు, విద్యార్థి సంఘాల నేతలు ఆరోపించారు. ఈ క్రమంలో పాఠశాల ముందు పలువురు ఆందోళనకు దిగారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హనుమకొండ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బిసి రిజర్వేషన్ బిల్లుపై అసత్య వార్తలు

- బిల్లు ఇంకా గవర్నర్ వద్దే పెండింగ్
- వివరణ ఇచ్చిన రాజ్‌భవన్ అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వార్త అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకో లేదని చెప్పారు. పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరించారు. అయితే.. గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణ కు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు-, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటు-న్నట్లు- వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్‌భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.



## ఓట్ చోరీపై అణుబంబులాంటి ఆధారాలు

### పునరుద్ఘాటించిన కాంగ్రెస్ నేత రాహుల్

**లక్నో, సెప్టెంబర్ 11 :** ఓట్ చోరీ గురించి త్వరలో 'అణుబాంబు లాంటి ఆధారాలు' వెల్లడిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుందని పునరుద్ఘాటించారు. ఓట్ చోరీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సాక్ష్యాధారాలను వెల్లడించానని, భవిష్యత్తులో' హైడ్రోజన్ బాంబ్ వంటి ఆధారాలు బయటపెడతానని అన్నారు.తన నియోజకవర్గం రారుబరేలీలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిషా) సమావేశానికి అధ్యక్షత వహించారు. కలెక్టరేట్‌లోని బచత్ భవన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) గురించి మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక, హర్యానాలో ఎన్నికలు దోచుకోబడ్డాయి. అధికారికంగా వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన సాక్ష్యాలను సమర్పించానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన ప్రూఫ్ వెల్లడించనున్నామని అన్నారు. ఓట్ చోర్, గద్దిచోర్ అనే నినాదం దేశవ్యాప్తంగా వినిపిస్తోందని అన్నారు. రాష్ట్రాల్లో ఓట్లు- దొంగిలించబ డి ప్రభుత్వాలు ఏర్పడు తున్నాయన్నది వాస్తవమని, వాటికి మీకు రుజువు ఇస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. హైడ్రోజన్ బాంబు పేలినపుడు, మొత్తం తుడిచిపెట్టు-కుపోతుందని, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని బిజెపి నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు.




## మహిళలకు ప్రభుత్వం దసరా కానుక

### ఒక్కో మహిళకు రెండు బతుకమ్మ చీరలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ, దసరా కానుక ఇవ్వనుంది. ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున ఇవ్వనున్నారు. ఈ కానుకకు సంబంధించి సమాఖ్య సంఘాల మహిళల జాబితాను సెర్ఫ్, మెప్మా రూపొందించాయి. ముందుగా తొలి విడతకు సంబంధించిన చీరలు ఒకటి రెండ్రోజుల్లో రానున్నాయి. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డుల్లో పేరున్న మహిళలకు బతుకమ్మ చీరలు అందించింది. అయితే కొందరికి అందకున్నా.. చాలా మంది ఈ చీరలు తీసుకున్నారు. అయితే తీసుకున్న వారు సైతం ఈ చీరలు నాసిరకంగా ఉన్నాయని ఉపయోగించలేదు. రైతులయితే వీటిని జొన్న, మొక్కజొన్న వంటి చేన్ల వద్దకు పక్షులు రాకుండా ఉంచడానికి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. వీటిని షోలాపూర్‌లో కిలోచొప్పున కొనుగోలు చేశారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. బతుకమ్మ, దసరా కానుకగా మంచి నాణ్యమైన చీరలు మహిళలకు కానుకగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఈ యేడు సంఘాలకు చీరలు ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నారు.

## గొర్రెల స్కామ్ కేసులో ఈడీ దూకుడు

- విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు
- కోట్లు గోల్‌మాల్ జరిగినట్లు గుర్తించిన ఈడీ




**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు- మేర మోసం చేసినట్టు- ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు- ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయా రంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు గుర్తించింది ఈడీ. ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు- తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు- ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు- రికార్డులు తయారుచేశారని.. కోట్లు కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు- చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది. గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేనివారు ఉన్నట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగలేదని.. కానీ వెయ్యి కోట్ల రూపాయలు మాయం చేసినట్లు పేర్కొన్నారు. నకిలీ విక్రేతలు, ఫేక్ బిల్లులను మళ్లీ మళ్లీ పేర్కొంటూ డబ్బులు దోచుకున్నట్టు ఆధారాలు గుర్తించారు. ఈడీ సోదాల్లో ప్రభుత్వ అధికారులకు, ఇతరులకు కిక్‌బ్యాక్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు, నకిలీ చెక్ బుక్‌లు, పాస్‌బుక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

## ఆస్తికోసం కన్నతల్లిని కడతేర్చిన కూతురు

### జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో ఘటన

**జనగామ, సెప్టెంబర్ 11 :** ఆస్తి కోసం కన్నతల్లిని కసాయి కూతురు చంపింది. ఈ సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దతండాకు చెందిన లక్ష్మి అనే మహిళకు సంగీత అనే కూతురు ఉంది. ఐదేళ్ల క్రితం వీరయ్య అనే యువకుడితో తన కూతురు పెళ్లి చేసింది. వివాహ సమయంలో కట్నం కింద లక్ష్మి తన ఎకరం భూమిలో 20 గుంటలు అమ్మి, ఆ డబ్బుతో 9 తులాల బంగారం చేయించి కూతురుకి కట్నం కింద అప్పజెప్పింది. అయితే మిగిలిన భూమి, డబ్బు కూడా తనకు ఇవ్వాలని సంగీత తన తల్లిని పలుమార్లు వేధించింది. భూమి ఇవ్వనని లక్ష్మి నిరాకరించడంతో సంగీత తన భర్తతో కలిసి తల్లిని చంపేందుకు ప్లాన్ వేసింది. లక్ష్మి నిద్రిస్తున్న సమయంలో భర్తతో కలిసి ఆమె గొంతు నులిమి చంపింది. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎదురుదాడి రాజకీయాల్లో ఆరితేరిన ఘనులు!



తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. "తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే" అనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటు కేసీఆర్ కుటుంబం దోచుకున్నది నిజం. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి ఏర్పడింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్న కొందరు బాగుపడ్డారు. కానీ రెండు రాష్ట్రాలు దివాళా తీశాయి. వారు గతంలో ఎలా పాలించారో ప్రజలకు ఇప్పటికే అర్థమైపోయింది. అప్పులు చేసి, రాజభోగాలు అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీశారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలు దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసేవారు లేరు. మళ్లీ అధికారాన్ని సాధించాలనే ఆశతో ఎదురు చూస్తున్నారు. "మూడు సంవత్సరాలు ఓపికపడి మళ్లీ మనదే సామ్రాజ్యం" అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి... అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ జగన్, కేసీఆర్ పాలనలు ఒకే తరహాగా, నియంతల పాలనలా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ రాలడం లేదు. మరిన్ని మూడు సంవత్సరాలు ఆగితే ప్రజలే మళ్లీ దిక్కులేక ఓటేస్తారని భావిస్తున్నారు. అందుకే ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురద జల్లే పని ఉధృతంగా సాగిస్తున్నారు. ఈ బురద రాజకీయాల్లో వైకాపా, బీఆర్‌ఎస్ నేతలు ఆరితేరిపోయారు. ప్రజలను ఆదుకోవాలన్న బాధ్యత లేకుండా చేసే విమర్శలు సిగ్గుచేటు కాక మరొకటి కావు. తమకే ముఖ్యమంత్రి పదవి సొంతమని, తమకంటే మరోకరికి ఆ అర్హత లేదన్న భావనలో జగన్, కేసీఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యత అని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా మళ్లీ కేసీఆర్ రావాలని, జగన్ రావాలని కోరుకుంటున్నారని అనుకూల పత్రికల్లో ప్రచారం చేస్తున్నారు. ఇలా తమకే నమ్మకం కలిగించుకున్న ఈ ఇద్దరు నేతలు, ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవలి పాలనలో ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపించినట్లు, ప్రజలు సుఖశాంతులతో జీవించినట్లు ప్రచారం జరిగింది. అనుకూల మీడియా ప్రశంసలు గుప్పించింది. ఇప్పుడు అంతా అధ్వాన్నంగా మారిపోయిందన్న ప్రచారం చేస్తూ, అదే వేదికలపై విమర్శలు చేస్తున్నారు. వారి అనుచరులు ఆ కథనాలను ప్రచారంలో ముందుకు తీసుకెళ్తున్నారు. సోషల్ మీడియాలో హద్దులు దాటి విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు ఇలా సాగుతున్నాయి. తెలంగాణలో కేసీఆర్ కుటుంబానికి చెందిన ఇద్దరు నేతలు డజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని గుర్తించరు. మూసీ ప్రక్షాళనను తప్పుపడతారు. ఎరువులు కేంద్రం పంపకపోతే కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుపడతారు.

ఇలాంటి విమర్శలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నట్లు నటిస్తూ వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోనూ జగన్ చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రచారం చేస్తున్నారు. పరిపాలన తనకే సాధ్యమని, మరెవరికీ కాదని నమ్ముతున్నారు. కేసీఆర్ తరఫున కేటీఆర్, హరీష్ రావు రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అప్పుడప్పుడు అనుచరులు సజ్జల, అంబటి, పేర్నినాని లాంటి వారు గళమెత్తుతున్నారు. గత పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు తెలుసు. ఎన్ని జరిగాయో, ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో ఆత్మ పరిశీలన అవసరమైన వైకాపా, బీఆర్‌ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని చేసిన ప్రచారం నిజమైందని మళ్లీ నమ్మించాలనుకుంటున్నారు. రాజధాని మునిగిపోతే బాగుండేదన్న భావనలో ఉన్నట్లు కనిపిస్తుంది. తాము చెప్పే అబద్ధాలను కొందరైనా నమ్ముతారా అన్నది వీరి నమ్మకం. అందుకే ఇరు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు వీరి పాలన నిరంకుశంగా సాగింది. తామే దివి నుంచి దిగిన నాయకులమన్నట్టు ప్రచారం చేసుకున్న వారు ఇప్పుడు అదే కోమాలో ఉన్నారు. అలా నమ్మడం వల్ల ప్రజలు గతంలో అధికారం అప్పగించారు.

ఇప్పుడు కూడా అబద్ధాలు చెప్పి నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే రోజూ అబద్ధాల ప్రచారంలో పోటీ పడుతున్నారు. తెలంగాణలో గత పాపాలపై ఒక్క ప్రశ్నకైనా సమాధానం ఇవ్వడం లేదు. కాళేశ్వరం, కార్ రేసింగ్ లాంటి అంశాలపై మౌనం పాటిస్తున్నారు. 'లొట్టపీసు కేసు' అంటూ తప్పించుకుంటున్నారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని భావిస్తున్నారు. తమ పార్టీ కార్యకర్తలు నమ్మి జారిపోకూడదన్న ఉద్దేశంతో బీఆర్‌ఎస్ నేతలు మళ్లీ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతపు భూ స్వాధీనం, అప్పుల పెంపు లాంటి అంశాలపై మాట్లాడటం లేదు. పార్టీ ఫిరాయింపులపై కూడా దుష్ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ తమకే పేటెంట్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రజలు మంచిచెడు తేడా తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను సమర్థించరాదు. వారు తప్పు చేస్తే నిలదీయాలి. చంద్రబాబు తప్పు చేసినా నిలదీయాలి. పాలకులను ఎప్పటికప్పుడు ప్రశ్నించగలిగితేనే ప్రజాస్వామ్యం బలంగా నిలుస్తుంది.

# ట్రంప్ చెలగాటం.. భారత్‌కు ఇరకాటం

## అమెరికాతో జాగ్రత్తగా ఉండడమే మేలు



**వాషింగ్టన్, సెప్టెంబర్ 11 :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం , తరవాత స్నేహం కోసం అర్రులు చాచడం చూస్తుంటే ఇదంతా ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారని తెలుసుకోవచ్చు. బెదిరించి గుప్పిట్లో పెట్టుకోవడం లేదా మరేదో కారణంగా చూడాలి. ఒక దశలో ఆయన ఐరోపా సమాఖ్యకు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురుతుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు. ఇదంతా ఆపరేషన్ సిందూర్ తరవాత గమనించవచ్చు. మరో రకంగా చెప్పాలంటే ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకునే క్రమంలో చేస్తున్న విన్యాసంగా చూడాలి. ఎందుకంటే ట్రంప్ మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని విదేశీ నిపుణులు సయితం అభిప్రాయపడ్డారు. సరళంగా జరుగుతున్న భారత్-అమెరికా వాణిజ్య చర్చలు ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల కారణంగా సంక్లిష్టంగా మార్చారు. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపుతానని చెప్పడం, టారిఫ్‌లను 50శాతానికి పెంచడం దీనికి బలమైన ఉదాహరణలు అన్నారు. భారత్‌ను యూరోపియన్ యూనియన్ వ్యతిరేక ట్రాప్‌లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అంటే అధికార బలంతో పరస్పర అంగీకారంతో ఒప్పందాలు చేసుకొనేలా ఒత్తిడి పెంచడం కావచ్చు. నిజంగానే ఇలాంటి ఒప్పందాలు చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని నిపుణులు చెప్పారు. ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా ఆపినా మన ఎగుమతిదారులకు కష్టాలు తప్పవు. భవిష్యత్తులో అమెరికా కుట్రలకు బలి కాకుండా ఉండలేమని కూడా గ్రహించాలి. ఇలాంటి డీల్స్‌ను తప్పించుకోవాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లలో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపించాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకొనేటట్లు-, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కెట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది. 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యుయేషన్ నిబంధన లు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టుబడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లౌక్యానికి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌నకు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ మనకు జీవన్మరణ సమస్యగా మారుతుందని చూడాలి.

# 13న ప్రధాని మోదీ మణిపూర్ పర్యటన

- అక్కడి ప్రజల్లో సర్వత్ర ఆసక్తి
- ఎలాంటి హామీలు ఇస్తారన్న ఉత్కంఠ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోదీ మణిపూర్ మాత్రం వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న సమయంలో ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉంది. బ్రిటిష్ వలస పాలకులు మణిపూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి, ఆ రెండిటినీ వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటుకొండ ప్రాంతాల్లో అధికంగా ఉండే కుకీ జాతులు, మైదాన ప్రాంతాల్లో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైషమ్యాలను రగుల్కొలుపుతోంది. కొండ ప్రాంతాల్లో ఉండే కుకీ జాతులు, ఇంకా నాగాలు మొదలైన తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు. అయితే వీరి అధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాంతాల్లో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు. వీరికి భూ వసతి తక్కువే అయినప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్తనం చెలాయిస్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డ్ తెగ హోదా సాధించుకునేందుకు పూనుకున్నారు. తద్వారా కొండ ప్రాంతాల్లోని భూములను తమ ఆర్థిక బలంతో కైవసం చేసుకోవచ్చన్నది వారి ఆలోచన. మణిపూర్ హైకోర్టు 2023 ఏప్రిల్ 14న మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని, ఆనాడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి సూచించింది. మెయితీలకు ఎస్టీ హోదా లభిస్తే కొండ ప్రాంతాల భూములు సమస్తం వారి అధీనమవుతాయని భావించిన కుకీలు ఆందోళనకు గురయ్యారు. తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు కుకీ జాతులు పోరాటపథంలోకి వచ్చారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా మెయితీలకు అనుకూలంగా వ్యవహరించారు. కుకీ జాతుల అలజడిని నిర్లక్ష్యం చేశారు. పైగా వారిని 'నార్కో టెరరిస్టులు' అని నిందించారు. దీంతో కుకీలు మే 3న బృహత్ నిరసన ప్రదర్శనకు ఉద్యుక్తులయ్యారు. మెయితీలు ప్రతిదాడులకు పూనుకున్నారు. హింస ప్రజ్వరిల్లింది. అది దావానలంలా రాష్ట్రమంతటా వ్యాపించింది. వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రెండేళ్లు దాటినా ఆ హింసాగ్నులు ఇంకా పూర్తిగా ఆరలేదు. మెయితీలు, కుకీ జాతులను దహించివేస్తున్న పరస్పర విద్వేషాగ్నులు మణిపురి సమాజాన్ని సైనికీకరణ దిశగా నెట్టి పోతున్నాయి. సంక్షోభానికి కారకుడైన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చివరికి పరిస్థితులు పూర్తిగా దిగజారిన తరువాత రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించాలో తేల్చుకోలేక పోయిన మోదీ సర్కారు రాష్ట్రపతి పాలనను విధించింది. అయినా పరిస్థితులు యథాతథంగానే కొనసాగుతున్నాయి. మెయితీలతో సహజీవనం అసాధ్యమని భావిస్తున్న కుకీ జాతులు తమ ప్రాంతా లకు శాసన నిర్మాణ అధికారాలతో కూడిన కేంద్ర పాలిత ప్రాంత హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మెయితీలు, కుకీ జాతుల మధ్య హింసాత్మక ఘర్షణలను నివారించేందుకు ఇరువర్గాల ప్రాంతాల మధ్య తటస్థ మండలాలను ఏర్పాటు చేసి, వాటిని కేంద్ర భద్రతా బలగాల కాపలాలో ఉంచారు. దీనివల్ల మణిపూర్‌లో ప్రజల, సరుకుల రవాణా నిర్విరామంగా సాగడం అసాధ్యమైపోయింది. మణిపూర్‌లో పరిస్థితులు మెరుగుపడాలం టే కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించాలి. ఇది జరగాలంటే బీజేపీతో సహా అన్ని రాజకీయ పక్షాలు విశాల దృక్కోణంతో నిర్ణయాలు తీసుకోవల సిన అవసరం ఉంది. ఇలా అతలాకుతలమైన ఈశాన్య భారత రాష్ట్రం శాంతిని సాధించాలి. ప్రధాని మోదీ పర్యటనతో మార్పు వస్తుందా అన్నది చూడాలి. అక్కడి ప్రజలకు ఎలాంటి హామీలు ఇస్తారన్నది ముఖ్యం. అన్నింటికంటే ముఖ్యంగాప్రజల్లో నమ్మకాన్ని కలిగించాల్సిన అవసరం ఉంది.

## గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి

- రేవంత్‌ను సర్కార్‌ను యువత క్షమించదు
- ట్వీట్ చేసిన కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు ఆదేశించినట్లు పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువు కోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ- పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్టు- గ్రూప్-1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నానంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



## లిక్కర్ స్కామ్‌లో జగన్ 3వేల కోట్ల దోపిడీ

- మద్యనిషేధం పేరుతో 30వేల మహిళల తాళ్లు తెంచారు
- విలేకర్ల సమావేశంలో సోమిరెడ్డి హెచ్చరిక

**నెల్లూరు, సెప్టెంబర్ 11 :** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో జగన్ అండ్ కో రూ.3 వేల కోట్లు- దోచుకున్నారని మాజీమంత్రి, సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో మద్య నిషేధం అని చెప్పి 30వేల మంది మహిళల తాళ్లు తెంచిన ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. గురువారం నెల్లూరులో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి టీడీపీని, తనను తిట్టందే తిన్నది అరగదని... తిన్నది అరగక ఆపరేషన్ చేయించుకున్నది కాకణినేనని ఎద్దేవా చేశారు. కాకాణి, రామిరెడ్డిపై ఎనిమిది కేసులు ఉన్నాయని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత కాకాణికి లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమం, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభను ప్రజలు విజయవంతం చేశారని చెప్పుకొ చ్చారు. నెల్లూరులో సాగరమాల నేషనల్ హైవే రోడ్డు పనులు అద్భుతంగా జరుగుతున్నాయని వివరించారు. ఏఎంఆర్, మేకపాటి కుటుంబ సభ్యులు నిజాయితీగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గ్రావెల్, ఇసుకకు వారు డబ్బులు కట్టి తోలుకుంటు-న్నారని స్పష్టం చేశారు. ఆ నిర్మాణ పనులను వైసీపీకి చెందిన వ్యక్తులే చేస్తున్నారని క్లారిటీ- ఇచ్చారు. కాకాణికి సిగ్గు, శరం లేదని విమర్శించారు. త్వరలో కాకణి చేసిన భూ దోపిడీని ఆధారాలతో సహా బయట పెడుతానని హెచ్చరించారు. కాకాణివి అన్ని నిరాధార ఆరోపణలే. ఆయన చేసిన అవినీతి, అన్యాయాల నుంచి తప్పించుకోలేడు. కాకాణికి అవినీతి, అక్రమాలు, దోపిడీలు చేసిన దాంట్లో పీహెచ్‌డీ చేసిన అనుభవం ఉంది. 204 రోజులు తప్పించుకొని తిరిగి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తిని జగన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడుగా చేశాడు. కాకణికి దోపిడీలో పీహెచ్‌డీ క్రింద డాక్టరేట్ ఇవ్వాలి. పుచ్చలపల్లి, నల్లపురెడ్డి, నేదురుమల్లి, బెజవాడ లాంటి వాళ్లు ఏలిన నెల్లూరు జిల్లాలో.. కాకాణి లాంటి వారిని జిల్లాలో చూడాల్సి వస్తోంది. మేము అధికారంలోకి వస్తే అని కాకాణి బెదిరిస్తున్నాడు.. మేము భయపడం. కోర్టు ఆర్డర్‌ను కాకణి లెక్క చెయడం లేదని.. ఆయన బెయిలును రద్దు చేయాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# మెదక్ పట్టణంలో మరోమారు వర్ష భీభత్సం

## భారీ వర్షంతో నీట మునిగిన పట్టణం





**మెదక్, సెప్టెంబర్ 11 :** మెదక్ పట్టణంలో గురువారం ఉదయం వర్షం దంచికొట్టింది. పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరోమారు ఉదయం వాన దంచి కొట్టడంతో వాగులు ఉధృతంగా ప్రవహించాయి.ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన భారీ వర్షాలు మెదక్ జిల్లాకు అపార నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. చెరువులకు గండ్లు పడడంతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరద ఉధృతికి ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టు లు దెబ్బతిన్నాయి. అనేక రూట్లలో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తమయింది. వందలాది విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి, ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. సబ్ స్టేషన్లు డ్యామేజీ అయ్యాయి. మైనర్ ఇరిగేషన్ చెరువుల కట్టలకు, కాల్వలకు గండ్లు పడ్డాయి. వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన వర్షాలకు మంజీరా నది, హల్దీ, పుష్పాల, పసుపులేరు, గుండు, నక్క వాగులు ఉధృతంగా ప్రవహించాయి. వరద ప్రభావంతో ఆయా మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. మెదక్, సిద్దిపేట, రామాయంపేట, తూప్రాన్ పట్టణాల్లో అనేక కాలనీలు, సంగారెడ్డి జిల్లాలో లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 99.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కొమురవెల్లి మండలంలో అత్యధికంగా 206.7 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పట్టణంలోని కోమటిచెరువు మత్తడి దూకింది. శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస నగర్, హైదరాబాద్ రోడ్డు, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎన్సాన్ పల్లి రోడ్డు ప్రాంతాల్లో మత్తడి కాలువ పొంగిపొర్లడంతో వరద ఇండ్లలోకి చేరింది.



## ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**చేవెళ్ల, రాజముద్ర న్యూస్ :** ఉపాధ్యాయులు నవ సమాజానికి మార్గదర్శకులని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల పట్టణంలోని ఈశ్వరి బ్యాంకెట్ హాల్‌లో చేవెళ్ల మండలానికి సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయులను, మొయినాబాద్ కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో మొయినాబాద్ మండలానికి సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయులను శాసన సభ్యులు యాదయ్య సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని, ఒక విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందన్నారు. బోధన వృత్తి అంటే కేవలం పాఠాలు చెప్పడం మాత్రమే కాదని, మంచివాడిగా, మంచి పౌరుడిగా తీర్చిదిద్దడమే అసలు లక్ష్యం అన్నారు. మన జీవితాల్లో తల్లిదండ్రుల తర్వాత గౌరవం పొందవలసిన వారు ఉపాధ్యాయులే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమానికి, విద్యార్థుల భవిష్యత్తుకు కట్టుబడి ఉందన్నారు. అలాగే ఎమ్మెల్యే ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ... విద్యారంగ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




## 15న తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

### ఎమ్మార్పీఎస్ పిలుపు

**ఖమ్మం జిల్లా బ్యూరో రాజముద్ర న్యూస్ సెప్టెంబర్ 11 :** నేలకొండపల్లి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పెన్షన్ పెంపు హామీను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నేలకొండపల్లిలో వివిధ సంఘాల నేతృత్వంలో గురువారం ఒక అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోమవారం (15వ తేదీ) తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు పిలుపునిచ్చారు.. ఈ సమావేశంలో ఎంఆర్పీఎస్ మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగ, మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెన్షన్లు పెంచుతామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ వాగ్దానంపై 55 లక్షల మంది పెన్షనుదారులు వారికి మద్దతు ఇచ్చారు. కానీ 21 నెలలు గడిచినా ఇప్పటివరకు ఈ హామీ నెరవేరలేదు. ఇది పెన్షనుదారులతో చేసిన గడబిడ" అని తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో, 15వ తేదీ సోమవారం నేలకొండపల్లి తహశీల్దార్ కార్యాలయంపై మహా ముట్టడి నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ ముట్టడిలో అన్ని వర్గాల పెన్షనుదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సురేష్ మాదిగ అన్ని సంఘాలకు అభ్యర్థించారు. ఈ సమావేశంలో ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు పొట్ట పింజర బాలస్వామి మాదిగ, తోళ్ల వెంకన్న మాదిగ, రాయబారపు గురవయ్య మాదిగ, ఎంఎస్పీ నాయకుడు చారి శ్రీను మాదిగ, ఎంఆర్పీఎస్ నాయకులు మారేపల్లి రామదాసు మాదిగ, టౌన్ అధ్యక్షుడు గుండెపొంగు శ్రీకాంత్ మాదిగ, కుక్కల లక్ష్మి మాదిగ, చారి తదితర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు...



## సెప్టెంబర్ 14న లైసెన్స్‌డ్ సర్వేర్లకు సప్లిమెంటరీ పరీక్ష

- పరీక్షను సంబంధిత అధికారులు సజావుగా నిర్వహించాలి
- వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** సెప్టెంబర్ 14న నిర్వహించే లైసెన్సుడ్ సర్వేయర్ల సప్లిమెంటరీ పరీక్షను సజావుగా నిర్వహించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. గురువారం సెప్టెంబర్ 14న నిర్వహించే లైసెన్సుడ్ సర్వేయర్ల సప్లిమెంటరీ పరీక్ష నిర్వహణకు సంబంధించి అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సమన్వయ సమావేశ నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... పరీక్షను సజావుగా నిర్వహించేందుకు గాను అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. థియరీ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు, ప్లాటింగ్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షలో ఉత్తీర్ణత సాధించని 76 మంది థియరీ అభ్యర్థులు, 92 మంది ప్లాటింగ్ అభ్యర్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలు నిర్వహణలో ఎటువంటి కాపీయింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రానికి వచ్చే అభ్యర్థులు ఏదేని ప్రభుత్వ గుర్తింపు కార్డును తీసుకురావాలని ఆయన సూచించారు. పరీక్ష రోజున నిరంతర విద్యుత్తు ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారికి సూచించారు. పరీక్ష కేంద్ర పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ కు సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు వైద్య సిబ్బందిని నియమించాలని డిఎంహెచ్‌ఓ లలితా దేవికి సూచించారు. పరీక్ష కేంద్రం వద్దకు ఇతరులు ప్రవేశించకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. సమన్వయ సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి, డిహెచ్ఎస్ఓ సత్తార్, జడ్పీహెచ్ఎస్, ప్రధానోపాధ్యాయులు, సి.రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.



## అటవీ సంపదను ప్రతి ఒక్కరూ బాధ్యతగా కాపాడుకోవాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అటవీ అమర వీరులకు అడవుల సంరక్షణయే నిజమైన నివాళి

**ఖమ్మం జిల్లా బ్యూరో, రాజముద్ర న్యూస్, సెప్టెంబర్ 11 :** అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమ-రవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ - వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసే సమయంలో అటవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు. అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని, మానవ జీవన



విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి-వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారు. అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీచేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం అటవీ శాఖ ఆద్వర్యంలో అమరవీరులను స్మరించుకుంటూ వికారాబాద్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి జి జ్ఞానేశ్వర్, జిల్లాలోని ఐదు రేంజ్ ల రేంజ్ ఆఫీసర్స్, సెక్షన్ ఆఫీసర్స్, బీట్ ఆఫీసర్స్ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జిల్లా స్థాయి సమావేశంలో భాగంగా ప్లాంటేషన్ పూర్తయిన తర్వాత జిల్లా లోని వివిధ నర్సరీలలో మిగిలి ఉన్నటువంటి మొక్కల నిర్వహణ, ఆ మొక్కలను కాపాడడం గురించి చర్చించడం జరిగింది.





వర్షాలు ఇంకా కురుస్తున్నందున అవెన్యూ ప్లాంటేషన్ కి అనువైన ప్రాంతాలను గుర్తించి ప్లాంటేషన్ చేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. అటవీ శాఖకు చెందిన వివిధ అంశాలను కూలంకుషంగా చర్చించి తగు సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖాధికారి జి జ్ఞానేశ్వర్, వికారాబాద్ రేంజ్ ఆఫీసర్ కే. శ్యాం కుమార్, ధారూర్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్, తాండూరు రేంజ్ ఆఫీసర్ శ్రీదేవి సరస్వతి, పరిగి రేంజ్ ఆఫీసర్ ప్రతిమ, కొడంగల్ రేంజ్ ఆఫీసర్ సవిత, ఆయా రేంజ్ ల సిబ్బంది పాల్గొన్నారు.




## ఆహార భద్రత చట్టంపై ప్రజలలో అవగాహన కల్పించాలి

- ప్రతి అధికారి అంకితభావంతో పనిచేయాలి
- రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** ప్రజల హక్కులను కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అదేవిధంగా ఆహార భద్రతా చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం వికారాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమలుపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశాని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కమిషన్ సభ్యులు భారతి, శారద, ఆనంద్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని వివిధ శాఖలు ఇచ్చిన నివేదికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఆహార భద్రత చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. హక్కుదారులకు ఎలాంటి భంగం కలగకుండా న్యాయం చేకూర్చే విధంగా కమిషన్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాలకు చౌక ధర దుకాణాల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం తూనికల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద ఫిర్యాదుల పట్టిక, అధికారుల ఫోన్ నెంబర్లను, పనిచేసే వేళలను సూచించే విధంగా ఫ్లెక్సీలు ప్రదర్శించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, అంగన్వాడీలలో మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రోజువారి మెనూ పట్టికను ప్రదర్శింపజేయాలని ఆయన తెలిపారు. విద్యా, నిఘా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టిక ఆహార తినే హక్కు రాజ్యాంగం కల్పించిందని, పౌష్టిక ఆహారం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయి-ంలో పర్యటించి తనిఖీలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. ప్రతి అధికారి అంకిత భావంతో పనిచేసే ఆహార భద్రతను పకడ్బద్దీగా నిర్వహించాలని ఆయన సూచించారు. బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే పాఠశాలల్లో, వసతి గృహాల్లో ఆహార భద్రత చట్టంపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అంగన్వాడీలలో మాతా శిశువులకు పౌష్టిక ఆహారాన్ని కచ్చితంగా అందించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కమిషన్ చైర్మన్ తెలిపారు. చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దుకొని అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీఓ వాసు చంద్ర, డిఆర్డిఓ శ్రీనివాస్, పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, డిఎంహెచ్ఓ లలితా దేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, డిఇఓ రేణుక దేవి, ఫుడ్ సెక్యూరిటీ అధికారి జగన్నాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్-అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట, రాజముద్ర న్యూస్ :** రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చు క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవడానికి రాజీమార్గమే... రాజమార్గం కావున సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తెలిపారు. సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్- అదాలత్ ను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు,పట్టింపుల కు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని, జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడుటకు జాతీయ లోక్ - అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాధ్యతగా వ్యవహరించి,రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలన్నారు.జాతీయ లోక్-అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని తెలిపారు.



## వరద ముంపు నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు


### మాజీ కార్పొరేటర్ కె. సుభాష్ నాయక్

- అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, ప్రజలతో కలిసి పరిశీలన
- వరద నీటిని శాశ్వతంగా మూసీ నదిలోకి పంపేందుకు చర్యలు



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** వర్షం వచ్చిందంటే చాలు ఎగువ ప్రాంతమైన చెంగిచెర్ల నుండి దిగువ ప్రాంతం 2వ డివిజన్ కు చెరువులను తలపించేలా కాలనీలన్నీ జలమయం అవుతున్నాయని, ఆ వర్షపు నీటిని మళ్లీంచేందుకు శాశ్వత పరిష్కారం దిశగా రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని పీర్జాదిగూడ నగర 2వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్ తెలిపారు. ఈ మేరకు గురువారం హెచ్ఎండిఏ డిఇ సత్యప్రసాద్, ఏఈ వెంకటేష్, పీర్జాదిగూడ నగర డీఈ సాయినాథ్ గౌడ్, స్థానిక కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజలతో కలిసి కాలనీలలో తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎగువ ప్రాంతమైన చెంగిచెర్ల నుండి రెండో డివిజన్ కు వర్షపునీరు భారీగా వచ్చి చేరుతుండడంతో కాలనీలన్నీ జలమయమై ప్రజలకు అనేక ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. ఎస్ ఎన్ డి పి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చెంగిచెర్ల నుండి రెండో డివిజన్ మీదుగా 15వ డివిజన్ నుండి ఎస్ ఎఫ్ ఎస్ స్కూలు ముందు నుండి పర్వతాపూర్ చెరువులో వర్షపు నీరు పైపులైన్ల ద్వారా తరలించినట్లయితే శాశ్వత పరిష్కారం దొరికినట్లు అవుతుందని తెలిపారు. పర్వతాపూర్ చెరువు నుండి పెద్ద మూసికి వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు పైపులైన్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు పశు వైద్య మందుల పంపిణీ



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** ప్రభుత్వ పశు వైద్యశాలలో మందులు లేక పాడి రైతులు, సిబ్బంది ఇబ్బందులు పడుతూ ఎదురు చూస్తుండగా గత వారం పశు వైద్యానికి అవసరమైన అన్ని రకాల మందులు జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలకు పంపిణీ అయ్యాయని వికారాబాద్ జిల్లా పశువైద్య అధికారి సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ లోని డైరెక్టర్ కార్యాలయం నుండే మందుల ఆర్డర్స్ ఇవ్వగా అన్ని జిల్లాకార్యాలయాలకు మందులు పంపిణీ చేయబడ్డాయని తెలిపారు. సీజనల్ వ్యాధులకు సంబందించిన అన్ని రకాల టీకాలు వర్షాకాల ప్రారంభం నుండే అందుబాటులో ఉండగా గొర్రె, మేకలలో చిటుకు వ్యాధి, అమ్మతల్లి రోగం, బ్లూటంగ్ సొల్లు రోగం పి పి ఆర్ వ్యాధి నివారణ టీకాలు, ఆవు గేదెలలో జబ్బవాపు గుండె వాపు రోగాలు గాలికుంటూ వ్యాధి, ఎల్ ఎస్ డి చర్మ ముద్ద వైరల్ రోగ నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. గతంలో మాదిరిగానే త్వరలో అన్ని గొర్రె మేకలకు నట్టల మందులు కూడా సప్లై అవబోతున్నట్లు హెడ్ ఆఫీసు నుండి సంకేతాలు అందినట్లు పేర్కొన్నారు. 75 శాతం సబ్సిడీ పై గడ్డివిత్తనాల కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయన్నారు. సిబ్బంది కొరతా చాలా ఉన్నప్పటికీ ఖాళీగా ఉన్న సెంటర్స్ కు ప్రక్క సెంటరు నుండి ఇంచార్జి, డిప్యూటేషన్ పద్ధతి ద్వారా జిల్లాలోని అన్ని సెంటర్స్ నుండి పశువైద్య సేవలు అందించడానికి సాయశక్తులా కృషి చేస్తున్నామని జిల్లా పశు వైద్య అధికారి సదానందం తెలియచేశారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డ..
# జవహర్‌నగర్ గడ్డ

- ఎక్కడ చూసినా ఏముంది గర్వకారణం అన్ని అక్రమ నిర్మాణాలే కదా
- లక్షల్లో ముడుపులు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్న అధికారులు
- కంటి తుడుపు చర్యలు తప్ప.... అక్రమ నిర్మాణాలను కూల్చిన దాఖలాలు లేవాయే...
- అధికారులారా నిద్రమత్తు విడవండి... అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపండి






**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ నిర్మాణాలను నేలమట్టం చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి.**

**జవహర్ నగర్, రాజముద్ర న్యూస్:** జవహర్ నగర్ ప్రధాన రహదారిని ఆనుకొని మున్సిపల్ కార్యాలయం ఎదురుగానే అక్రమ సెల్లార్ తవ్వకాలు, ఎలాంటి అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ నిర్మాణ పనులు చక చక జరుగుతున్నాయి. ఇంత దర్జాగా నిర్మాణం చేపడుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేసే సిబ్బంది, అక్రమ నిర్మాణదారులు మధ్య దళారుల నుంచి బేరసారాలు నడుపుతూ లక్షలలో ముడుపులు దండుకొని వారి కనుసన్నల్లోనే కార్పొరేషన్ పరిధిలో వందల సంఖ్యలో నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో పేదలు 60 గజాలలో రేకుల రూములు నిర్మాణం చేసుకుంటే రాత్రి రాత్రే జెసిబిలతో విరుచుకుపడి పోలీసుల బందోబస్తుతో నిర్దాక్షణంగా కూల్చివేతలు జరుపుతున్న అధికార యంత్రాంగం ఇలాంటి నిర్మాణాల పైన మౌనం వహించడం, అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారనేది స్పష్టంగా అర్థమవుతుంది. ఈ అక్రమ నిర్మాణాలపై మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పురపాల శాఖ అధికారులకు ఇప్పటికే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ, ఇక్కడ అవినీతికి అలవాటు పడ్డ అధికారులు, పై అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి సర్కార్ ఆదాయానికి గండి కొడుతూ, ఇక్కడ నిర్మాణాలపై ఇంతవరకు ఏ ఒక్క నిర్మాణం పైన సరైన చర్యలు తీసుకొని నిర్మాణాన్ని కూల్చివేసిన దాఖలాలు లేవు. ఇప్పటివరకు అక్రమ నిర్మాణం ఏ ఒక్కటి కూడా పూర్తిగా తొలగించిన సందర్భాలు లేవు. మీదికి మాత్రం మొక్కుబడిగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారంటే దీన్ని బట్టి అర్థమవుతుంది. అధికారులు ఎంతటి నిబద్ధతతో విధి నిర్వహణలో నిజాయితీగా విధులు నిర్వహిస్తున్నారో తేటతెల్లమవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపడతారా... అధికారుల మెప్పు కోసం హడావుడి చేసి తూతూమంత్రంగా అక్రమ నిర్మాణాలను తొలగించి చేతులు దులుపుకుంటారా...? కఠిన చర్యలు తీసుకుంటారా అనేది వేచి చూడాలి.



## ఆ ఆఫర్లు ప్రమాదకరం..
## రష్యా సైన్యంలో చేరొద్దు : కేంద్రం అలర్ట్

**ఢిల్లీ:** ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో కొందరు భారతీయులు రష్యా సైన్యం తరఫున పనిచేస్తున్నట్లు పలుమార్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ అంశం కేంద్రం దృష్టికిరాగా.. ఈ నియామకాలపై గురువారం విదేశాంగశాఖ స్పందించింది. రష్యన్ ఆర్మీ ఆఫర్లు ప్రమాదకరమని హెచ్చరించింది. "రష్యా సైన్యంలో భారతీయ పౌరులను నియమించుకున్నట్లు ఉన్న నివేదికలు మా దృష్టికి వచ్చాయి. రష్యా సైన్యంతో పనిచేయడం వల్ల కలిగే ప్రమాదాల గురించి ఇప్పటికే ప్రభుత్వం పలుమార్లు హెచ్చరించింది. ఇదంతా ప్రమాదకర వ్యవహారం కాబట్టి.. రష్యా సైన్యంలో చేరేందుకు ఇచ్చే ఆఫర్లకు దూరంగా ఉండాలని, అందులో చేరొద్దని మరోసారి సూచిస్తున్నాం. అక్కడ పనిచేస్తున్న వారిని కూడా వెనక్కి పంపించాలని కోరుతూ రష్యా అధికారులతో చర్చలు జరుపుతున్నాం. బాధిత కుటుంబాలనూ సంప్రదిస్తున్నాం" అని ప్రభుత్వ ప్రకటన ద్వారా విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అప్రమత్తం చేశారు. నిర్మాణపనుల సాకుతో తమను రష్యాకు రప్పించి యుద్ధంలో మోహరించారని ఉక్రెయిన్‌లోని దొనెట్స్క్ ప్రాంతంలోని ఇద్దరు భారతీయులు ఆరోపించారు. వారు స్టూడెంట్ లేక విజిటర్స్ వీసా మీద అక్కడికి వెళ్లారని సమాచారం. ఈ విషయం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ఈ వ్యవహారాన్ని దిల్లీ, మాస్కోలోని రష్యా అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. గతంలోనూ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్ర ప్రభుత్వం.. అక్కడ ఉన్నవారిని స్వదేశానికి రప్పించేందుకు రష్యా ప్రభుత్వంపై తీవ్రఒత్తిడి తీసుకువచ్చింది. గతేడాది రష్యాలో పర్యటించిన ప్రధాని మోదీ.. ఈ పరిస్థితి గురించి పుతిన్‌తో ప్రధానంగా చర్చించిన విషయం తెలిసిందే.



## ఓటర్ ఐడీ వివాదం..
### కోర్టులో సోనియాగాంధీకి ఊరట

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీకి దిల్లీ కోర్టులో ఊరట లభించింది. ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. అసలు ఈ కేసు ఏంటంటే..? కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ దిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఆ వ్యవహారంలో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 1983లో సోనియాకు భారత పౌరసత్వం వచ్చింది. 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గత నెల భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు సోనియా పేరును చేర్చారని పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని రాసుకొచ్చారు. అయితే దానిపై విమర్శలు రావడంతో 1982లో ఓటర్ జాబితా నుంచి ఆమె పేరు తొలగించారని, 1983లో మళ్లీ కనిపించిందని వెల్లడించారు. అప్పుడు కూడా పౌరసత్వం రావడానికన్నా ముందే మళ్లీ జాబితాలోకి పేరు వచ్చి చేరిందని విమర్శించారు. "రాజీవ్‌ను వివాహమాడిన తర్వాత పౌరసత్వం రావడానికి 15 ఏళ్లు ఎందుకు పట్టిందని ఇక్కడ ప్రశ్నించడం లేదు. ముందే ఓటర్ జాబితాలో ఆమె పేరు కనిపించడం ఎన్నికల ప్రక్రియ దుర్వినియోగం కాకపోతే ఇంకేంటి..?" అని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దాఖలైన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఎన్నికల సంఘం చేపట్టడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇందులో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాలలో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని ఆయన ఆరోపించారు. ఈ విమర్శల వేళ సోనియా గాంధీ పౌరసత్వం, ఓటర్ జాబితాలో ఆమె పేరు చేరిన సమయాన్ని భాజపా ఎత్తి చూపింది.

## ఆర్జేడీ నేత దారుణ హత్య



**బిహార్:** బిహార్‌లో ఆర్జేడీ నేత దారుణ హత్యకు గురయ్యారు. మరికొన్ని రోజుల్లో జరగనున్న ఎన్నికలకు సిద్ధమవుతున్న రాజ్‌కుమార్ రాయ్ అలియాస్ అల్లా రాయ్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్రగుప్తంలోని మున్నాచక్ ప్రాంతంలో ఈ హత్య జరిగింది. పట్నాలోని రాఘోపూర్ నియోజకవర్గం నుంచి పార్టీ తరఫున పోటీ చేసేందుకు రాయ్ సిద్ధమయ్యారు. ఈక్రమంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి అతిసమీపం నుంచి రాయ్‌పై కాల్పులు జరిపారు. అనంతరం అక్కడినుంచి పరారయ్యారు. ఈ సమాచారం అందగానే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రాయ్‌ను ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. హత్య జరిగిన ప్రాంతంలో ఆరు బుల్లెట్ షెల్స్ లభ్యమయ్యాయని ఓ పోలీసు అధికారి తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకొని, సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. అయితే, భూవివాదమే ఈ హత్యకు కారణమని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందన్నారు. రాయ్‌కు రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు ఉన్నట్లు తెలుస్తోందన్నారు. కాగా.. మరికొన్ని రోజుల్లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ హత్య తీవ్ర దుమారం రేపుతోంది.

## భారత్‌తో 'మసాలా డీల్' కోసం
# ట్రంప్ టారిఫ్ గేమ్స్..




అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారు. ఒక దశలో ఆయన ఐరోపా సమాఖ్యకు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురుతుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. ఓ చేతిలో క్యారెట్, మరో చేతిలో కర్ర పట్టుకొన్న చందాన దీని వ్యవహారశైలి ఉంది. భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు. ట్రంప్ మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడ్డారు. సరళంగా జరుగుతున్న భారత్–అమెరికా వాణిజ్య చర్చలు.. ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల కారణంగా సంక్లిష్టంగా మారాయన్నారు. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపుతానని చెప్పడం, టారిఫ్‌లను 50శాతానికి పెంచడం దీనికి బలమైన ఉదాహరణలుగా కనిపిస్తున్నాయి. భారత్‌ను మసాలా డీల్స్ (మ్యూచువల్లీ అగ్రిడ్ సెటిల్‌మెంట్స్ అచీవ్డ్ థ్రూ లివరేజ్ ఆర్మ్–ట్విస్టింగ్) ట్రాప్‌లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారని ఇప్పటికే నివేదికలు వెలువడ్డాయి. అంటే అధికార బలంతో పరస్పర అంగీకారంతో ఒప్పందాలు చేసుకొనేలా ఒత్తిడి పెంచడం. వీటిని చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని పేర్కొన్నాయి. కేవలం ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా ఆపించేందుకు.. మన ఎగుమతిదారులను బలి చేయాల్సి ఉంటుందని.. భవిష్యత్తులో వాషింగ్టన్ కుట్రలకు వారు మరింత తేలిగా బాధితులవుతారని హెచ్చరించాయి.

### నాడు జీటీఆర్ఐ ఏం చెప్పిందంటే..

ట్రంప్ కార్యవర్గం ముఖ్యంగా భారత్‌లో వ్యవసాయ రంగంలో వాటా కోసం తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతుందని ఇప్పటికే గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ కూడా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ జులైలో ఓ నివేదిక విడుదల చేసింది. ట్రంప్ కార్యవర్గం ఆశిస్తున్న డీల్స్ రాజకీయంగా అస్థిరమైనవని, ఆర్థికంగా వినాశకరమైనవని వెల్లడించింది. వీటిని అంగీకరిస్తే కోలుకోలేనివిధంగా నష్టపోవాల్సి ఉంటుందని పేర్కొంది. ముఖ్యంగా ట్రంప్‌నకు బాగా ఇష్టమైన మసాలా డీల్స్ ఏకపక్షంగా ఉంటాయని హెచ్చరించింది. భాగస్వామ్య దేశాలు అమెరికా వస్తువులపై టారిఫ్‌లను తగ్గించేలా చేయడమే కాకుండా వాటికి ఎటువంటి రాయితీలు అందనీయరని చెప్పింది. ఇంత చేసినా భవిష్యత్తులో తిరిగి టారిఫ్‌లు విధించరనే హామీ లేదని జీటీఆర్ఐ వెల్లడించింది. అసలు ఈ డీల్స్ దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం కాకుండా తాత్కాలిక రాజకీయ లక్ష్యాల కోసమే ఉద్దేశించినవని పేర్కొంది. భారత్ ఒక్కటే కాదు ట్రంప్ నుంచి ఇలాంటి బెదిరింపులు అందుకొన్న దేశాలు డజన్ల సంఖ్యలో ఉన్నాయని చెప్పింది. ఇలాంటి మసాలా డీల్స్‌ను తప్పించుకోవాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లలో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపించాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకొనేటట్లు, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కెట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది. భారత బృందం 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యుయేషన్ నిబంధనలు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టుబడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లౌక్యానికి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌నకు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ, వాషింగ్టన్ నుంచి వచ్చే అనూహ్య మార్పులకు ఇబ్బందిపడటం భారత్‌కు సాధ్యం కాదని నిపుణులు అంటున్నారు.

## నేపాల్ తాత్కాలిక
## ప్రధానిగా కుల్మన్ ఘీసింగ్



**కాఠ్‌మాండూ:** రాజకీయ అస్థిరతలో కూరుకుపోయిన నేపాల్‌కు తాత్కాలిక ప్రధానిగా కుల్మన్ ఘీసింగ్ బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఆయన పేరును జన్–జెడ్ ప్రతిపాదించగా.. అన్నివర్గాల నుంచి ఆమోదం లభించినట్లు సమాచారం. మరికాసేపట్లో ఈ నియామకంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వాధినేత రేసులో మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి, కాఠ్‌మాండూ మేయర్ బాలేంద్ర షా, విద్యుత్తు బోర్డు మాజీ ఎండీ కుల్మన్ ఘీసింగ్ పేర్లు వినిపించాయి. ఇందులో కర్కి నేపాల్ అత్యున్నత న్యాయస్థానానికి సీజేగా పనిచేసిన ఏకైక మహిళ కావడం విశేషం. ఇక బాలేంద్ర షా.. బెంగళూరులో ఉన్నత విద్యను అభ్యసించారు. తాత్కాలిక నేత ఎంపికలో అధ్యక్షుడికి, జెన్–జెడ్‌కు సహకరిస్తామని నేపాలీ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ నేతల అవినీతిపై నేపాల్‌లో చెలరేగిన హింస కాస్త సద్దుమణిగింది. తీవ్ర హింసాత్మక ఘటనలు జరగడంతో మంగళవారమే ప్రధాని కేపీ శర్మ ఓలి సహా, పలువురు మంత్రులు రాజీనామా చేయడంతో ఆందోళనకారులు శాంతించారు. దేశంలో శాంతిభద్రతల బాధ్యతలను మంగళవారం రాత్రి నుంచే చేపట్టిన సైన్యం.. కర్ఫ్యూ విధించి కాఠ్‌మాండూ వీధుల్లో కవాతు నిర్వహించిన సంగతి తెలిసిందే.



## లైంగిక వేధింపుల కేసు..
### 14లక్షల ఫైళ్లను శోధిస్తున్న పోలీసులు

**ఆస్ట్రేలియా :** ఆస్ట్రేలియాలో దారుణ విషయం వెలుగు చూసింది. ఓ చిన్నారుల సంరక్షణ కేంద్రంలో పనిచేసే వ్యక్తిపై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. అతడి వద్ద అనేక ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని విశ్లేషించగా.. లక్షలాది ఫైళ్లు ఉన్నాయని గుర్తించారు. లైంగిక వేధింపుల కేసుకు సంబంధించి చిన్నారుల సంరక్షణ కేంద్రంలో పనిచేస్తున్న ఓ వ్యక్తిని ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు జులైలో అరెస్టు చేశారు. ఇటీవల అతడి నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు అనేక ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో దాదాపు 14లక్షల ఫైళ్లు ఉన్నట్లు గుర్తించారు. వాటిని విశ్లేషించే పనిలో నిమగ్నమైన ఫోరెన్సిక్ అధికారులు.. అందులో 5.5లక్షల చిత్రాలే ఉన్నాయని కనుగొన్నారు. ఇవన్నీ లైంగిక వేధింపులకు సంబంధించినవి కానప్పటికీ.. వీటిని శోధించడం అతిపెద్ద పని అని దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాల్లో ఉన్న డేటాను విశ్లేషించే పనిలో నిమగ్నమయ్యామని, బాధితుల గోప్యతకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అయితే, కోర్టు ఆదేశాల దృష్ట్యా నిందితుడి వివరాలు కూడా బయటకు వెల్లడించలేదు.

## అమెరికా చేసిందే మేమూ చేశాం
### ఖతార్‌లో దాడుల్ని సమర్థించుకున్న నెతన్యాహు

**ఇజ్రాయెల్ :** హమాస్ కీలక నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ దాడులు చేసిన సంగతి తెలిసిందే. దీన్ని పలు దేశాలు ఖండించాయి. అయితే, ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. గురువారం ఆయన ఓ వీడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యూఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. '9/11 దాడుల తర్వాత వాటికి కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా చెప్పింది. దీనిపై ఐక్యరాజ్య సమితిలో తీర్మానం కూడా చేసింది. ఇప్పుడు మేము అదే చేశాం' అని నెతన్యా హు పేర్కొన్నారు. ఈసందర్భంగా అఫ్గానిస్థాన్‌లో అల్–ఖైదా ఉగ్రవాదులను వెంటాడి, అనంతరం పాకిస్థాన్‌లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా నేత ఒసామా బిన్‌లాడెన్‌ను అమెరికా బలగాలు చంపేసిన విషయా న్ని ఆయన ప్రస్తావించారు. తమ చర్యలను ఖండిస్తున్న పలు దేశాలను నెతన్యాహు తప్పు బట్టారు. ఆత్మరక్షణ కోసం, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందుకు తమను ప్రశంసించాల్సింది పోయి.. తప్పుబడుతున్నా రంటూ అసహనం వ్యక్తంచేశారు. మరోవైపు.. ఖతార్ పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హమాస్‌కు ఆ దేశం సురక్షితమైన స్వర్గధామంగా మారిందన్నారు. ఉగ్రవాదులకు నిధులు సమకూరుస్తోందన్నారు. ఖతార్‌తో సహా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలను ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాంటివారిని బహిష్కరించాలని, లేదంటే చట్టం ముందు నిలబెట్టాలన్నారు. అలా చేయకపోతే.. ఇజ్రాయెల్ చర్యలకు దిగుతుం దన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్ తీవ్రంగా పరిగణించింది. భారత్‌తో సహా పలు దేశాలు ఈ దాడులను ఖండించాయి.

# ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్..

## అంపైర్లు, మ్యాచ్ రిఫరీలూ మహిళలే



ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ టోర్నీ చరిత్రలోనే తొలిసారి పూర్తి స్థాయిలో మహిళలతో ఈ మెగా ఈవెంట్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత మహిళల టీ20 వరల్డ్ కప్, 2022 కామన్వెల్త్ గేమ్స్‌లోనూ ఇలా మహిళా అంపైర్లు, రిఫరీలను ఐసీసీ నియమించింది. అయితే వరల్డ్ కప్‌లో మాత్రం ఇదే మొదటి సారి. ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ సెప్టెంబర్ 30 నుంచి భారత్, శ్రీలంక ఉమ్మడి ఆతిథ్యంలో జరగనుంది. ప్యానల్‌లో 14 మంది అంపైర్లు, నలుగురు మ్యాచ్ రెఫరీలు తమ సేవలందించనున్నారు. మహిళా అంపైర్లలో.. చాలామంది క్రికెట్ అభిమానులకు సుపరిచతమైన వారే ఉన్నారు. క్లైర్ పోలోసాక్, జాక్వెలిన్ విలియమ్స్, స్యూ రెడ్‌ఫెర్న్‌కు ఇది మూడో మహిళల ప్రపంచ కప్. అలాగే.. లారెన్ అగెన్‌బాగ్, కిమ్ కాటన్‌కు ఇది రెండో టోర్నీ. మ్యాచ్ రెఫరీ ప్యానల్.. అనుభవజ్ఞులు, కొత్తవారితో సమతూకంగా ఉంది. ట్రూడీ ఆండర్సన్, షాంద్రే ఫ్రిట్జ్, జీఎస్ లక్ష్మి, మిచెల్ పెరీరా ఈ ప్యానల్‌లో సభ్యులుగా ఉన్నారు. పూర్తిగా మహిళా అంపైర్లు, మ్యాచ్ రెఫరీలతో మెగా టోర్నీ నిర్వహించనుండటాన్ని చరిత్రాత్మకమైన మార్పుగా ఐసీసీ ఛైర్మన్ జైషా కొనియాడారు. 'ఇది మహిళల క్రికెట్ ప్రయాణంలో ఒక అద్భుత ఘట్టాన్ని సూచిస్తోంది. ఈ ముందడుగు కొత్త ఒరవడికి మార్గం సుగమం చేస్తుందని మేం ఆశిస్తున్నాం.









## టీ20ల్లో అభిషేక్ శర్మ అరుదైన ఘనత

### తొలి భారత క్రికెటర్‌గా రికార్డు

టీమ్ఇండియా ఓపెనర్ అభిషేక్ శర్మ దూకుడు గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మిస్టర్ 360, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా ఆశ్చర్యపోయేలా హిట్టింగ్ చేయడంలో అభిషేక్ దిట్ట. అంతర్జాతీయ టీ20 మ్యాచుల్లో అత్యధిక స్ట్రైక్‌రేట్ (193.50) కలిగిన బ్యాటర్ అతడే. ఇక ఐసీసీ ర్యాంకుల్లోనూ అగ్రస్థానం అభిషేక్ శర్మదే. అనతికాలంలోనే టాప్ ర్యాంక్‌కు చేరుకోవడానికి కారణం అతడి బ్యాటింగ్ ప్రదర్శనే. ఇప్పుడు ఆ ఆటతీరుతో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. భారత్ తరఫున సూపర్ ఫీట్ సాధించి తొలి ప్లేయర్‌గా నిలిచాడు. ఆసియా కప్‌లో యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో టీమ్ఇండియా 9 వికెట్ల తేడాతో మరో 93 బంతులు మిగిలిఉండగానే విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈ 57 పరుగులకే ఆలౌటైంది. అనంతరం లక్ష్యఛేదనలో భారత్ వేగంగా ఆడేసింది. తన చిన్ననాటి స్నేహితుడు శుభ్‌మన్ గిల్ (20లి)తో కలిసి అభిషేక్ (30: 16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఇన్నింగ్స్‌ను ఆరంభించాడు. యూఏఈ బౌలర్ హైదర్ అలీ వేసిన తొలి బంతినే అభిషేక్ సిక్స్‌గా మలిచాడు. ఇలా టీ20ల్లో లక్ష్య ఛేదనకు దిగినప్పుడు మొదటి బంతికే సిక్స్ కొట్టిన తొలి భారత బ్యాటర్ అభిషేక్ కావడం గమనార్హం. గతంలో ఇంగ్లాండ్‌పై రోహిత్ (2021), జింబాబ్వేపై యశస్వి జైస్వాల్(2024), ఇంగ్లాండ్‌పై సంజుశాంసన్ (2025) తొలి బంతిని స్టాండ్స్‌లోకి పంపించారు. కానీ, వీరంతా తొలుత టీమ్ఇండియా బ్యాటింగ్ చేసినప్పుడు మాత్రమే అలాంటి ఫీట్ సాధించారు.



## నొవాక్ జకోవిచ్..
## ఇక 'సెర్బియా స్టార్' కాదా?

ఇకనుంచి నొవాక్ జకోవిచ్‌ను సెర్బియా స్టార్ అని పిలవలేమా? తాజాగా వస్తోన్న కథనాల ప్రకారం పరిస్థితి అలానే ఉంది. తన మకాంను సెర్బియా నుంచి గ్రీస్‌కు మార్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే గ్రీక్ గోల్డెన్ వీసాకు జకోవిచ్ దరఖాస్తు చేసినట్లు సమాచారం. ఏథెన్స్‌లోని సెయింట్ లారెన్స్ కాలేజీలోనూ తన పిల్లలు స్టెఫాన్, తారా కోసం అడ్మిషన్లు తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అక్కడ ఓ ఇంటిని కూడా కొనుగోలు చేశాడని కథనాలు వెలువడ్డాయి.
ఇటీవల వరకూ 'సెర్బియా అంబాసిడర్'గా ప్రధాని అలెక్సాండర్ వుకిక్ నుంచి ప్రశంసలు అందుకొన్న జకోవిచ్ ఇప్పుడు విరోధిగా మారిపోవడం గమనార్హం. సెర్బియా ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పిన విద్యార్థులకు టెన్నిస్ దిగ్గజం జకోవిచ్ మద్దతు పలికాడు. దీంతో అతడిపై అక్కడి ప్రభుత్వం నుంచి తీవ్ర స్థాయిలో ఒత్తిడి వచ్చింది. ఈ కారణంతో తన సొంత దేశాన్ని వదిలి వెళ్లిపోవాలని జకోవిచ్ భావించినట్లు వార్తలు వచ్చాయి. గత డిసెంబర్‌లో ఉద్రిక్తతల వల్ల 16 మంది ప్రాణాలు విడిచినట్లు సమాచారం. 'స్టూడెంట్స్ ఆర్ ఛాంపియన్స్' అని ఉన్న స్వెట్టర్‌ను ధరించి మరీ తన ఫొటోలను జకోవిచ్ సోషల్ మీడియాలో పోస్టు చేయడం సంచలనంగా మారింది.

### ఆ టోర్నీ నిర్వహణ కోసం..

సెర్బియా ఓపెన్ లేదా బెల్‌గ్రేడ్ ఓపెన్ టోర్నీని జకోవిచ్ కుటుంబమే నిర్వహిస్తోంది. 2009 నుంచి మొన్నటివరకూ సెర్బియా ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో మద్దతు లభించింది. కానీ, ఈసారి సెర్బియాలో జరిగే పరిస్థితులు లేకపోవడంతో బెల్‌గ్రేడ్ ఓపెన్‌ను ఏథెన్స్‌లో నిర్వహించాలని జకోవిచ్ ఫ్యామిలీ భావిస్తోంది. భవిష్యత్తులో పరిస్థితులు సద్దుమణిగితే మళ్లీ బెల్‌గ్రేడ్‌లోనే టోర్నీ జరిగే అవకాశాలు ఉంటాయని జకోవిచ్ ఫ్యామిలీ పేర్కొంది.



# భారత్-పాక్ మ్యాచ్‌పై పిటిషన్

### ఆగ్రహించిన సుప్రీం

ఆసియా కప్‌లో భారత్-పాక్ మ్యాచ్ రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. దానిని అత్యవసరంగా విచారించాలని పిటిషనర్లు కోరగా అత్యున్నత న్యాయస్థానం ఈవిధంగా స్పందించింది. 'అంత అత్యవసరం ఏమిటి? అది కేవలం ఒక మ్యాచ్. అలా జరగనివ్వండి. మ్యాచ్ ఆదివారం ఉంది. ఏం చేయాలి?' అని జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌ల ధర్మాసనం పిటిషన్ దాఖలు చేసిన న్యాయవాదిని ప్రశ్నించింది. ఆదివారం మ్యాచ్ ఉందని, శుక్రవారం జాబితాలో చేర్చకపోతే తన పిటిషన్ నిష్ఫలమవుతుందని న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందిస్తూ మ్యాచ్ జరగాల్సిందేనని అత్యున్న త న్యాయస్థానం వ్యాఖ్యానించింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ మ్యాచ్ జరుగుతోందని న్యాయవాది ఊర్వశీ జైన్ కోర్టుకు తెలిపారు. ఈ మ్యాచ్ జరగడం జాతీయ గౌరవం, ప్రజల మనోభావాలకు విరుద్ధమైన సందేశాన్ని పంపుతుందని వ్యాఖ్యానించారు. 'రెండు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్ అంటే స్నేహాన్ని, సామరస్యాన్ని ప్రదర్శించడం. కానీ, పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌లో మన ప్రజలు చనిపోయారు. సైనికులు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడారు. ఈ సమయంలో పాక్‌తో మ్యాచ్ ఆడటం తప్పుడు సందేశాన్ని పంపిస్తుంది. మన సైనికులు ప్రాణత్యాగాలు చేస్తుంటే.. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చిన దేశంతో ఆడుతూ వేడుక చేసుకుంటున్నాం' అని పిటిషన్‌లో వివరించారు. పాకిస్థాన్ ఉగ్రవాదుల చేతిలో ప్రా ణాలు కోల్పోయిన కుటుంబాలు కూడా ఈ మ్యాచ్ కారణంగా వేదనకు గురవుతాయని పిటిషనర్లు పేర్కొన్నారు. దేశ గౌర వం, పౌరుల భద్రత వినోదం కంటే ముఖ్యమైనవని అభిప్రా యపడ్డారు. రెండు దేశాల మ్యాచ్ జాతీయ ప్రయోజనాలకు హానికరమని వ్యాఖ్యానించారు. ఆసియాకప్‌లో భాగంగా సె ప్టెంబర్ 14న భారత్, పాక్‌ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఇందుకోసం దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం సిద్ధమైంది.

# రిటైర్మెంట్ ఊహాగానాలు..

### ఒక్క పోస్టుతో అందరి నోళ్లూ మూయించిన హిట్‌మ్యాన్



భారత వన్డే జట్టు సారథి రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై ఇటీవల తెగ చర్చ జరుగుతోంది. అయితే, అతడు మాత్రం తన గురించి కాదులే అన్నట్లుగా ఒకే ఒక్క పోస్టుతో అందరి నోళ్లూ మూయించాడు. తన లక్ష్యం 2027 వన్డే ప్రపంచకప్ అని చెప్పకనే చెప్పాడు. అందులో భాగంగా అక్టోబర్‌లోనే ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో ఆడేందుకు సిద్ధమని ఫొటోలను షేర్ చేసి స్పష్టంచేశాడు. వాకింగ్ చేస్తూ ఉన్న ఫొటోతోపాటు ప్యాడ్లను కట్టుకుంటున్న ఇమేజ్ అందులో ఉన్నాయి. దీంతో సోషల్ మీడియాలో రోహిత్ ఫ్యాన్స్ కామెంట్లతో హోరెత్తించారు. '2027 ప్రపంచకప్‌నకు భాయ్ సిద్ధమవుతున్నాడు'.. 'మైదానంలో చూసేందుకు ఎదురుచూస్తున్నాం' అంటూ కొందరు ప్రతిస్పందించారు.

### ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్..

ఇప్పటికే టెస్టులు, టీ20లకు వీడ్కోలు పలికిన రోహిత్, విరాట్ కోహ్లీ ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో ఆడాలని ఉవ్విళ్లూరుతున్నారు. అక్కడ సత్తా చాటితే విమర్శకులకు అడ్డుకట్ట వేయొచ్చనేది వారి ఆలోచన. అయితే, ఆస్ట్రేలియాతో మ్యాచులకు ఇటీవల భారత్ జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. ఇవాళ్టి నుంచి దులీప్ ట్రోఫీ ఫైనల్ ప్రారంభం కానుంది. ఆసీస్‌తో వన్డే, టీ20 సిరీస్‌లకు జట్ల ఎంపికకు ఇవే ప్రామాణికమయ్యే అవకాశం లేకపోలేదు. రోహిత్, విరాట్‌ను మాత్రం మేనేజ్‌మెంట్ భారత్ తరఫున ఆడాలని బలవంతం చేయలేదని తెలుస్తోంది. దీంతో వారిని ఆసీస్‌తో వన్డే సిరీస్‌కు ఎంపిక విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే వీరిద్దరూ ఫిట్‌నెస్ టెస్టులనూ ముగించారనే వార్తలు వచ్చాయి.

# మేం పోగొట్టుకోవడానికి ఏమీ లేదు

### ఒమన్ కెప్టెన్ జతీందర్ సింగ్




యూఏఈ వేదికగా ఆసియా కప్ జరుగుతోంది. ఒమన్ జట్టు తొలిసారిగా ఈ మెగా టోర్నీకి అర్హత సాధించింది. గ్రూప్ స్టేజీలో తన మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 12న పాకిస్థాన్‌తో ఆడనుంది. తర్వాత సెప్టెంబర్ 19న భారత్‌తో తలపడనుంది. ఈ నేపథ్యంలో ఒమన్ జట్టు కెప్టెన్.. జతీందర్ సింగ్ తమ సన్నద్ధత గురించి మాట్లాడాడు. 'ఇది కేవలం మా ఆటగాళ్లకే కాదు.. ఒమన్ క్రికెట్‌కే మరుపురాని ఘట్టం. టీ20 క్రికెట్‌లో ఏ జట్టు ఏ టీమ్‌నైనా ఓడించగలదు. మా ఆటగాళ్లు ఫియర్‌లెస్ క్రికెట్ ఆడటానికి సిద్ధంగా ఉన్నారు. మేం చాలా చక్కగా సన్నద్ధమై ఇక్కడకు వచ్చాం. అలాగే అదృష్టవశాత్తు హాంకాంగ్‌తో రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడాం. మా ఆటగాళ్లు మంచి రిథమ్‌తో కనిపిస్తున్నారు' అని జతీందర్ సింగ్ ఆనందం వ్యక్తం చేశాడు. టీమ్ఇండియా గురించి మాట్లాడమని అతణ్ని అడిగినప్పుడు.. 'టీమ్ఇండియాలోని సభ్యులందరూ స్టార్సే. వారికి క్రికెట్‌లో ఎంతో నైపుణ్యం ఉంది. మేం మాత్రం ఆటగాళ్ల పేర్లపై కాకుండా, బంతి, బ్యాట్ మీదే మా దృష్టి పెట్టాలనుకుంటున్నాం. అలాగే ఒమన్ జట్టులో చాలా మంది విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు అభిమానులున్నారు. బౌలర్లలో మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రాను ఫాలో అవుతారు. మిడిల్ ఆర్డర్‌ను ముందుకు నడిపించడంలో సూర్యకుమార్ యాదవ్ చాలా గ్రేట్' అని జతీందర్ సింగ్ వివరించాడు.



## 4.6 ఎకరాలకు రూ.3,472 కోట్లు

దక్షిణ ముంబయిలోని నారీమన్ పాయింట్ ప్రాంతంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రికార్డు ధరకు 4.61 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. అందుకోసం ముంబయి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఏకంగా రూ.3,472 కోట్లు చెల్లించింది. దీంతో ఈ ఏడాది భూమి కొనుగోళ్లలో ఇదే అత్యధిక ధర అని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఆర్‌బీఐ.. ముంబయి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి కొనుగోలు చేసిన భూమి మంత్రాలయ, బాంబే హైకోర్టు, కొన్ని కార్పొరేట్ హెడ్‌క్వార్టర్లకు సమీపంలో ఉంది.
జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ప్రస్తుతం ఆర్బీఐ కొనుగోలు చేసిన భూమిని వేలం వేయాలని ముంబయి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ తొలుత భావించింది. అందుకోసం గతేడాది అక్టోబరులో ప్రణాళిక రచించింది. 1970 ప్రాంతంలో ప్రణాళికాబద్ధమైన వాణిజ్యకేంద్రంగా ఆవిర్భవించిన తర్వాత నారీమన్ పాయింట్‌లో తెర పైకి వచ్చిన మొట్టమొదటి భారీ భూవేలం ఇది. అయితే, ఈ టెండర్ రద్దయింది. తమ హెడ్‌క్వార్టర్స్‌ను విస్తరించుకోవాలని కేంద్ర బ్యాంకు ఆసక్తి చూపించడమే అందుకు కారణమని తెలిసింది. సెప్టెంబర్ 5న తాజా ఒప్పందం రిజిస్టర్ అయ్యింది. అందుకోసం రూ.208 కోట్ల స్టాంప్ డ్యూటీ చెల్లించినట్లు సమాచారం. విలువైన భూమి కొనుగోలుతో ఆర్‌బీఐ ముంబయి రియల్‌ఎస్టేట్ రంగంలో తన ఆస్తులను విస్తరించినట్లయింది. ముంబయి మింట్ రోడ్ హెడ్‌క్వార్టర్ సహా ఇతర చోట్ల ఆర్‌బీఐకి స్థిరాస్తులు ఉన్నాయి. సంస్థాగత ప్రయోజనాల కోసమే కొత్తగా కొనుగోలు చేసిన భూమిని ఆర్‌బీఐ అభివృద్ధి చేసే అవకాశం ఉంది. ఈ చర్య భారత ఆర్థిక రాజధానిలో కేంద్ర బ్యాంకు ఉనికిని బలోపేతం చేస్తుంది. ముంబయి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ నగరంలో మరిన్ని ప్రాజెక్టులను విస్తరించాలని భావిస్తోంది. అందుకోసం దక్షిణ, మధ్య ముంబయిలోని విలువైన స్థలాలను విక్రయిస్తోంది. అలా వచ్చిన ఆదాయంతోనే కొత్త ప్రాజెక్టులు చేపట్టనుంది.



## స్వల్ప లాభాల్లో దేశీయ మార్కెట్ సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 123 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 25,000 మార్క్ దాటింది. ఈ ఉదయం 81, 217.30 వద్ద ప్రారంభమైన సూచీ ఫ్లాట్‌గా కదలాడింది. చివరకు 123 పాయింట్లు లాభపడి 81,642.22 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 39.45 పాయింట్లు పెరిగి 25,012.55 వద్ద ముగిసింది. రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 33 పైసలు తగ్గి 88.44 వద్ద ఉంది.




## పెళ్లి పిలుపులతో ఆర్థిక వ్యవస్థపై అంచనా

### జీఎస్టీ తగ్గింపు సానుకూలం..

ఆర్థిక వ్యవస్థ ఎంత బలంగా ఉందో అంచనా వేయడానికి ఓ వ్యాపార దిగ్గజం వినూత్న ఐడియాను ఇచ్చారు. పెళ్లి పిలుపుల ఆధారంగా దేశ పరిస్థితిపై అంచనాకు రావొచ్చని వస్త్రరంగ సంస్థ రేమాండ్స్ సీఎండీ గౌతం సింఘానియా వెల్లడించారు. అదే సమయంలో జీఎస్టీ రేట్ల తగ్గింపు సానుకూల అంశమన్నారు. ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌తో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ ఆర్థిక పరిస్థితిని అంచనావేయడానికి ప్రత్యేక పద్ధతిని అనుసరిస్తామని సింఘానియా చెప్పారు. ఇందుకోసం పెళ్లి ఆహ్వానాలను లెక్కిస్తామన్నారు. పెద్ద సంఖ్యలో వీటిని అందుకుంటే ఆర్థిక వ్యవస్థ చక్రాలు సజావుగా తిరుగుతూ ముందుకు వెళుతున్నట్లే అన్నారు. ప్రజల ఖర్చు చేసే సామర్థ్యాన్ని ఇది తెలియజేస్తుందని చెప్పారు. సీజన్‌లో డిమాండ్ పెరుగుదలను ముందే చెప్పడంతోపాటు ఇతర సానుకూల సంకేతాలను ఇస్తుందన్నారు. ఈ ఏడాది జీఎస్టీ కోతలు, ఇతర నిర్ణయాలు సానుకూల అంశాలుగా వెల్లడించారు. రానున్న రెండు త్రైమాసికాల్లో డిమాండ్ బలంగా ఉండనుందని చెప్పారు.

### పన్ను తగ్గింపుతో వృద్ధికి ఊతం..

ఇటీవల కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను తగ్గింపు నిర్ణయం ఆటోమొబైల్ రంగంపై సానుకూలంగా ఉంటుందని భారత వాహనదారుల తయారీ సంఘం అధ్యక్షుడు శైలేష్ చంద్ర పేర్కొన్నారు. సంస్థ వార్షిక సదస్సులో ఆయన మాట్లాడుతూ తమ రంగం ఎదుర్కొంటున్న కొన్ని రకాల సమస్యలకు ప్రభుత్వం సరైన పరిష్కారం ఇచ్చిందన్నారు. వాహనాలపై జీఎస్టీ తగ్గింపునకు ఆయన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. భారత ఆటోమొబైల్ రంగంలో వృద్ధికి ఊతం ఇస్తుందని చెప్పారు. వాహనాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తుందని వెల్లడించారు.

# అగ్ర కథానాయకుడి పాటకు కొరియోగ్రఫీ

## జీవిత కల నెరవేరిందన్న విజయ్




అగ్ర కథానాయకుడు చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ చేయాలని ప్రతి డ్యాన్సర్‌కు ఉంటుంది. మన శంకర వరప్రసాద్ గారు సినిమాతో తనకు ఆ కల నెరవేరిందని పొలాకి విజయ్ అన్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న మూవీలో నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీకి సంబంధించిన ఓ పాటను చిత్రీకరించే పనిలో టీమ్ ఉంది. ఈ పాటకు కొరియోగ్రఫీ చేసే అవకాశం విజయ్‌కు రావడంతో ఎక్స్ వేదికగా భావోద్వేగ పోస్ట్‌ను పెట్టారు. చిన్నప్పటి కల..ఎవరి డ్యాన్స్ చూసి పెరిగానో.. ఎవరి స్టెప్స్ చూసి డ్యాన్స్ మీద ఇష్టం కలిగిందో.. ఎవరి డ్యాన్స్ చూసి నేను ఇండస్ట్రీకి వెళ్లాలి అని అనుకున్నానో.. ఎవరి డ్యాన్స్ చూసి నాకు ఆయనతో ఒక ఛాన్స్ వస్తుందా? అని ఫీలయ్యానో.. అలాంటి డ్యాన్స్‌కు దేవుడైన వన్ అండ్ ఓన్లీ మెగాస్టార్ చిరంజీవి గారికి నేను కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడం నాకు దేవుడిచ్చిన పెద్ద గిఫ్ట్. 2025 నా జీవితంలో ఒక పెద్ద మలుపు. ఈ రోజు మా బాస్‌తో పనిచేసే అవకాశం రావడానికి కారణం అనిల్ రావిపూడి సర్, సుస్మితగారు, సాహు గారు. మీ సహకారానికి ధన్యవాదాలు. ఇది మర్చిపోలేని బహుమతి. మీకెప్పటికీ రుణపడి ఉంటాను. సమీర్ సర్ సహకారానికి కూడా ధన్యవాదాలు. ప్రతి ఒక్క డ్యాన్సర్ కల బాస్‌తో కలిసి పనిచేయడం. మా అమ్మానాన్నలకు కూడా ఆయనంటే అభిమానం. వారి ఆశీస్సులు ఉండటం వల్ల నేను ఈరోజు ఆయన వరకూ చేరుకున్నానని భావిస్తున్నా. చిరంజీవి సర్ మీ ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను. అని విజయ్ పేర్కొన్నారు. వచ్చే సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# గృహహింస కేసు..

## హైకోర్టులో హన్సికకు చుక్కెదురు

నటి హన్సికకు బాంబే హైకోర్టులో చుక్కెదురైంది. గృహహింస కేసుకు సంబంధించి ఆమె దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సోదరుడి భార్య ఫిర్యాదుతో హన్సికతో సహా ఆమె తల్లిపై గతంలో కేసు నమోదైన సంగతి తెలిసిందే. హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వానీ.. టీవీ నటి ముస్కాన్ జేమ్స్‌ను 2020లో వివాహం చేసుకున్నారు. కొన్ని కారణాల వల్ల 2022లో విడిపోవాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో హన్సిక సహా సోదరుడు ప్రశాంత్, తల్లి జ్యోతిలపై ముస్కాన్ గృహ హింస చట్టం కింద ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో హన్సిక, జ్యోతిలకు ముంబయి సెషన్స్ కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. తమపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ హన్సిక, ఆమె తల్లి బాంబే హైకోర్టును ఆశ్రయించారు.



## సిద్ధూ జొన్నలగడ్డ..
## తెలుసుకదా టీజర్ విడుదల

యువ హీరో సిద్దు జొన్నల గడ్డ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తెలుసు కదా. ఈ సినిమాకు పాపులర్ స్క్రీన్ రైటర్ కోన వెంకట్ సోదరి నీరజ కోన దర్శకత్వం వహిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అక్టోబర్ 17న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను వదిలారు మేకర్స్. ఈ సినిమాలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి, టాలీవుడ్ బ్యూటీ రాశి ఖన్నా కథానాయికలుగా నటించబోతున్నారు. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి యువరాజ్ సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు.

# నువ్వు యాక్షన్ హీరో అవుతావ్

## కార్తికేయన్‌కు తలైవా ప్రశంసలు



శివకార్తికేయన్‌పై అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రశంసలు కురిపించారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శివకార్తికేయన్ నటించిన మదరాసి ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి ఆదరణ సొంతం చేసుకుంటోంది. తాజాగా ఈ సినిమా చూసిన రజనీ చిత్రబృందాన్ని అభినందించారు. ఈ విషయాన్ని తెలుపుతూ శివకార్తికేయన్ పోస్ట్ పెట్టారు. తాను దైవంగా భావించే తలైవా నుంచి ప్రశంసలు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సినిమా బాగుంది. నీ నటన మరో స్థాయిలో ఉంది. అద్భుతంగా నటించావు. మదరాసి నాకు చాలా నచ్చింది. నువ్వు యాక్షన్ హీరో అయిపోతావు. నా దీవెనలు నీకు ఎప్పుడూ ఉంటాయి అంటూ తన ట్రేడ్‌మార్క్ చిరునవ్వుతో రజనీకాంత్ నన్ను ప్రశంసించారు. నా దైవం నుంచి అభినందనలు అందుకోవడం ఆనందంగా ఉందని శివకార్తికేయన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా విడుదలైన అనంతరం కోలీవుడ్ సినీ ప్రముఖులు దీన్ని ప్రశంసిస్తూ ఎక్స్ వేదికగా చిత్రబృందానికి అభినందనలు తెలిపారు. దర్శకుడు శంకర్, లింగుస్వామి మదరాసిపై రివ్యూ ఇచ్చారు. మదరాసి కథేంటంటే...తమిళనాడులో తుపాకీ సంస్కృతిని అలవాటు చేసి సొమ్ము చేసుకోవాలనేది ఒక సిండికేట్ పన్నాగం. విరాట్ (విద్యుత్ జమ్వాల్), చిరాగ్ (షబీర్ కల్లరక్కల్) అనే ఇద్దరు స్నేహితుల్ని రంగంలోకి దించి ట్రక్కులకొద్దీ ఆయుధాల్ని తరలిస్తుంది. అవన్నీ ఓ ఫ్యాక్టరీకి చేరుతుండగా ఎన్.ఐ.ఎ.కి తెలుస్తుంది. ప్రేమ్‌నాథ్ (బిజు మేనన్) నేతృత్వంలోని ఎన్.ఐ.ఎ. ఆపాలని ప్రయత్నించినా అది సాధ్యం కాదు. దాంతో ఆయుధాలు నిల్వ ఉంచిన ఫ్యాక్టరీ మొత్తాన్ని పేల్చివేయాలనే ఒక ఆపరేషన్‌కి నడుం బిగిస్తుంది ఎన్.ఐ.ఎ. అయితే ఈ ఆపరేషన్ అంత సులభమైనదేమీ కాదు. ఒకరి ప్రాణాల్ని పణంగా పెట్టాల్సిందే. సరిగ్గా అదే సమయంలో ఆత్మహత్య చేసుకోవాలనుకున్న రఘురామ్ (శివకార్తికేయన్)ను ప్రేమ్‌నాథ్ కలుస్తాడు. ప్రాణాల్ని ఏమాత్రం లెక్కచేయని రఘురామ్‌ని ఈ ఆపరేషన్‌లోకి తీసుకురావాలని

# ఐశ్వర్య ఫోటోలు వాడడానికి లేదు

## వాడితే కఠిన చర్యలు తప్పవన్న కోర్టు




ఇకపై ఐశ్వర్య అనుమతి లేకుండా ఆమె ఫొటోలు వాడడానికి వీల్లేదని న్యాయస్థానం ఆదేశించింది. ఐశ్వర్య ఫొటోలు దుర్వినియోగం చేయడం వల్ల ఆమెకు ఆర్థికంగా నష్టం కలిగించడమే కాకుండా ఆమె గౌరవం, ప్రతిష్ఠ ను దెబ్బతీసినట్లేనని కోర్టు పేర్కొంది. ఈమేరకు ఆమె ప్రచార, వ్యక్తిగత హక్కులకు రక్షణ కల్పిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ఎవరైనా విడితే కఠిన చర్యలు తప్పవని ఢిల్లీ హైకోర్టు హెచ్చరించింది. అనుమతి లేకుండా తన ఫొటోలు వాడుతున్నారంటూ ఇటీవల నటి ఐశ్వర్యారాయ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ కేసులో గురువారం న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఐశ్వర్య పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. అందులో గుర్తించిన యూఆర్ఎల్‌లను తొలగించి బ్లాక్ చేయాలని ఇకామర్స్ వైబ్‌సైట్‌లను, గూగుల్ సహా ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. నోటీసులు అందిన 72 గంటల్లోపు పిటిషన్‌లో ఐశ్వర్య పేర్కొన్న యూఆర్ఎల్ బ్లాక్ చేయాలని పేర్కొంది. ఆ యూఆర్ఎల్స్‌ను ఏడు రోజుల్లో బ్లాక్ చేసేలా ఆదేశాలివ్వాలని కేంద్ర ఐటీ, సమాచార శాఖకు కోర్టు సూచించింది. ఈ కేసులో తదుపరి విచారణ జనవరి 15న జరగనుంది. ఇక ఇదే విషయంపై ఐశ్వర్య భర్త, నటుడు అభిషేక్ బచ్చన్ కూడా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# రంగీలా రీ రిలీజ్‌ను ప్రకటించిన రామ్‌గోపాల్ వర్మ



బాలీవుడ్ కల్ట్ క్లాసిక్ సినిమాలలో ఒకటైన రంగీలా సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించాడు ఆ చిత్ర దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. ఈ సినిమా విడుదలై సెప్టెంబర్ 8 నాటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ అల్ట్రా మీడియా ఈ సినిమాను త్వరలోనే 4కే వెర్షన్‌లో రీ రిలీజ్ చేయబోతుందని వర్మ సోషల్ మీడియా వేదికగా తెలిపాడు. రంగీలా సినిమా 1995లో విడుదలై బాక్సాఫీస్ వద్ద విజయం సాధించింది. ఈ సినిమాలో ఆమిర్ ఖాన్, ఊర్మిళ మాతోండ్కర్, జాకీ ష్రాఫ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమాతోనే ఏ.ఆర్. రెహమాన్ బాలీవుడ్‌కి సంగీత దర్శకుడిగా పరిచయమయ్యారు. ఈ చిత్రానికి ఆయన అందించిన పాటలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. అయితే ఈ సినిమా మళ్లీ థియేటర్లలో ఎప్పుడు విడుదలవుతుందనేది ఇంకా స్పష్టంగా తెలియదు, కానీ అక్టోబరులో రీరిలీజ్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలవుతున్న సయారా




బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న సైయారా చిత్రం ఓటీటీలోకి రాబో తుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం సెప్టెంబర్ 12 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాకు మోహిత్ సూరి దర్శకత్వం వహించగా.. ఆహాన్ పాండే, అనిత్ పడ్డా హీరో హీరోయిన్‌లుగా నటించారు. ఆషిఖీ 2, ఎక్ విలన్ వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత మోహిత్ సూరి దర్శకత్వంలో ఈ సినిమా రావడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే జూలై 18న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఆ అంచనాలను అందుకుంటూ బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించింది. మొదటిరోజు నుంచే భారీ కలెక్షన్లు రాబడుతున్న ఈ చిత్రం ఇటీవల రూ.581 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టినట్లు చిత్రబృందం యష్‌రాజ్ ఫిలిమ్స్ ప్రకటించింది. ఈ సందర్భంగా సరికొత్త రికార్డును అందుకుంది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా ఈ సినిమా నిలిచింది. కేవలం ఇండియాలోనే రూ.400 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించగా.. వరల్డ్ వైడ్‌గా రూ.169 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. మరోవైపు ఈ సినిమా ఓటీటీ రానుడటంతో ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com